ప్రపంచానికే నడకను నేర్పిన సింధు నాగరికత

'చరిత్ర అడక్కు... చెప్పింది వినూ' అనేది సినిమాలకు మాత్రమే పనికొచ్చేమాట. 'చరిత్ర తెలుసుకోకుండా చెప్పేదేదీ వినకు' అనేది జీవితానికి ఉపకరించే సూత్రం. సమకాలీన సమాజంతో సంబంధం లేకుండా గతం ఉండదు. చారిత్రక అవగాహన లేకపోతే వర్తమానం అంతుపట్టదు. ముఖ్యంగా గ్రూప్-2 వంటి పరీక్షల్లో చరిత్ర ప్రాధాన్యం ఎనలేనిది. గ్రూప్-2 జనరల్ స్టడీస్‌లో 'భారతదేశ చరిత్ర, జాతీయోద్యమం' ఈసారి ఓ ప్రధానాంశం. దీనిపై కనీసం 25 ప్రశ్నలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో-చరిత్రను విస్తృతంగా చదవాల్సిందే. అయితే సింధు నాగరికత మొదలు స్వాతంత్ర్య సాధన వరకు మహాసాగరంలా కనిపించే చరిత్రలో ఏం చదవాలి, ఎలా చదవాలి, ఎంతని చదవాలి అన్న అయోమయం ఉద్యోగార్థుల్లో కలిగితే అది అసహజమేమీ కాదు. అయిదువేల సంవత్సరాల భారత చరిత్ర విస్తృతి అంతటిది. ఎన్నెన్నో వైరుధ్యాలు, వైవిధ్యమైన భారత చరిత్రను గ్రూప్-2 కోణంలో విశ్లేషించి, అరటిపండు ఒలిచినట్లుగా మీకందించేందుకు మేం చేస్తున్న ప్రయత్నమిది.

సింధు నాగరికత

దేశ చరిత్రను రెండువేల ఏళ్ల వెనక్కి జరిపిన నాగరికత ఇది. ఆర్యుల తోనే భారతదేశ చరిత్ర ప్రారంభమైందని 1920 వరకూ చరిత్రకారులు భావించారు. కానీ ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన, విస్తారమైన, నవ నాగరిక సంస్కృతికి మన దేశం పుట్టినిల్లన్న వాస్తవం. 1921లో దయారాం సాహ్ని హరప్పాను, 1922లో ఆర్.డి. బెనర్జీ మొహంజొదారోను కనుగొనడంతో వెల్లడైంది. ఈ నాగరికత స్థూలంగా క్రీ.పూ. 3000-1500ల మధ్య విలసిల్లిందన్నది చరిత్రకారుల అభిప్రాయం. కాంస్య యుగానికి చెందిన ఈ నాగరికత- 12,99,600 చదరపు కిలోమీటర్ల భారీ విస్తీర్ణంలో వ్యాపించి ఉంది. భౌగోళికంగా పశ్చిమాన సుక్తోజెందార్ నుంచి తూర్పున అలంగీర్‌పూర్ వరకూ, ఉత్తరాన కాశ్మీర్ వద్ద ఉన్న మండ నుంచి దక్షిణాన మహారాష్ట్రలోని దైమాబాద్ పట్టణం వరకూ సింధు నాగరికత విస్తరించింది.

సమాజంలో ప్రధాన వర్గాలు

సింధు ప్రజలు మాతృస్వామిక వ్యవస్థను అనుసరించారు. ఆనాటికి వర్ణవ్యవస్థ ఆవిర్భవించలేదు. వ్యాపారులు, చేతివృత్తులవారు, వ్యవసాయదారులు, ఆటవికులు సింధు సమాజంలో నాలుగు ప్రధాన వర్గాలు. వ్యవసాయం, వాణిజ్యం సింధు ప్రజల ప్రధాన వ్యాపకాలు. ప్రపంచంలోనే పత్తిని పండించిన తొలి సమాజం వారిది. వాణిజ్యపరంగానూ సింధు ప్రజలు కొత్త ఒరవడికి తెరచాపలెత్తారు. మెసపటోమియా, ఈజిప్ట్, గ్రీస్ వంటి ప్రాంతాలలో నౌకల ద్వారా ఉధృతంగా వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించారు. అందుకోసం ప్రత్యేకంగా నౌకాశ్రయాలను నిర్మించుకున్న ఘనత వీరిది. ఆచార విశ్వాసాల పరంగానూ సింధు ప్రజలు విలక్షణమైన పంథానే అనుసరించారు. పశుపతి, అమ్మతల్లికి, జంతు, వృక్షాదులకు వీరు పూజాధికాలు నిర్వహించినట్లు తెలుస్తోంది. ప్రపంచంలో సింధు నాగరికతను విలక్షణ వేదికపై నిలుపుతున్న అంశం- వారి నగర నిర్మాణ కౌశలం. స్కేల్ పెట్టి కొలిచారా అన్నట్లు నిలువూ, అడ్డంగా వీధులను సమాన బ్లాకులుగా విభజించారు. ఇళ్ల నిర్మాణంలో కూడా వారు అదే పరిణతిని కనబర్చారు. ప్రతి ఇంటికీ ప్రవేశ, నిష్క్రమణ ద్వారం; స్నానపు గదులు, మురుగునీటి వ్యవస్థ కచ్చితంగా ఉండేవి. ఇరవై ఒకటో శతాబ్దంలో కూడా భారతదేశంలోని అనేక పట్టణాల్లోనూ ఇప్పటికీ ఆ స్థాయి సౌకర్యాలు లేవంటే అతిశయోక్తి కాదు. అందుకే సింధు నాగరికత 'పట్టణ నాగరికత' అన్న పేరు గణించింది.

ప్రజల ఆహార అలవాట్లు

గోధుమ, బార్లీ సింధు ప్రజల ప్రధాన ఆహారం. పప్పుదినుసులు, నూనెగింజలు కూడా వీరు ఆహారంలో వినియోగించారనడానికి ఆధారాలున్నాయి. స్టియాటైట్ అనే సున్నపు రాయితో వీరు విస్తృతంగా ముద్రికలను తయారుచేశారు. రకరకాల జంతువులు, పశుపక్ష్యాదులను ముద్రించిన ముద్రికలు రెండు వేల వరకు దొరికాయి. కుండలను, బంక మట్టితో బొమ్మలను తయారుచేయడంలో వీరు సిద్ధహస్తులు. వీరిది బొమ్మల లిపి. వీటిని ఇప్పటి వరకూ చరిత్రకారులు ఛేదించలేకపోయారు. 400 రకాల బొమ్మలను ఉపయోగించి వీరు వ్యక్తం చేసిన భావాలను చదవగలిగితే సింధు నాగరికతకు సంబంధించి మరిన్ని వాస్తవాలు వెలుగు చూస్తాయి.

ఆబ్జెక్టివ్ ప్రశ్నలు ఇలా అడగచ్చు...

1. **సింధు నాగరికత కాలంలో అతిపెద్ద పట్టణ మేది?**
   ఎ) హరప్పా బి) లోథాల్
   సి) మొహంజొదారో డి) చన్హుదారో
2. **వరిని పండించిన ఆధారాలు ఎక్కడ లభించాయి?**
   ఎ) బన్వాలీ బి) కాలిబంగన్
   సి) రంగపూర్, లోథాల్ డి) దైమాబాద్
3. **సింధు ప్రజల గణాంక కొలమానంలోని ప్రామాణిక సంఖ్య ఎంత ?**
   ఎ) 4 బి) 8 సి) 16 డి) 32
4. **హరప్పా నాగరికత కాలంలో అత్యంత పవిత్రమైనదిగా పూజలందు**

PDF compression, OCR, web optimization using a watermarked evaluation copy of CVISION PDFCompressor

కొన్న జంతువేది?

ఎ) మేక బి) పులి

సి) కుక్క డి) వృషభం

5. కోట లేకుండా నిర్మించిన ఒకే ఒక నగరమేది?

ఎ) మొహంజొదారొ బి) అలంఘీర్‌పూర్

సి) చన్హుదారొ డి) బన్వాలి

6. సింధు ప్రజల ప్రధాన రవాణా వాహనం?

ఎ) ఎద్దులబండి బి) పడవ

సి) వృషభ వాహనం డి) చక్రాల బండి

7. భారత ఉపఖండంలో కుమ్మరి చక్రం ఎక్కడ బయటపడింది?

ఎ) మెహ్‌గిర్ బి) మండ

సి) రూపర్ డి) హరప్పా

8. సింధు ప్రజల లిపిని తొట్టతొలుత ఎప్పుడు గుర్తించారు?

ఎ) 1843 బి) 1853 సి) 1924 డి) 1944

9. సింధు ప్రజలు అత్యంత పవిత్రంగా భావించి పూజించిన పక్షి?

ఎ) నెమలి బి) చిలుక

సి) కొంగ డి) పావురం

10. 'ఇండియన్ సివిలైజేషన్' రచయిత ఎవరు?

ఎ) మెక్‌మిలన్ బి) మార్షల్

సి) మార్టిమర్ వీటర్ డి) ఆర్.డి. బెనర్జీ

11. ప్రాచీన కాలంలో సింధు ప్రాంతాన్ని ఏమని పిలిచేవారు?

ఎ) కాలీ బి) మెలూహ

సి) కచ్ డి) ద్రవిడ

12. సిరాబుడ్డీ ఎక్కడ దొరికింది?

ఎ) రూపర్ బి) కాలిబంగన్

సి) చన్హుదారొ డి) మెహ్‌గిర్

13. లోథాల్ నగరం ఏ నది ఒడ్డున ఉంది?

ఎ) సరస్వతి బి) రావి

సి) బొగవర్ డి) సింధు

14. కాలిబంగన్ ఏ రాష్ట్రంలో ఉంది?

ఎ) అసోం బి) పంజాబ్

సి) రాజస్థాన్ డి) కాశ్మీర్

15. సింధు ప్రజలు ఎక్కడ నుంచి వెండిని దిగుమతి చేసుకునేవారు?

ఎ) మెసపటోమియా బి) గ్రీస్

సి) కాశ్మీర్ డి) అఫ్గాన్, ఇరాన్

16. సింధు ప్రజలు ఉపయోగించిన వస్త్రాల మూట ఎక్కడ దొరికింది?

ఎ) లోథాల్ బి) కాలిబంగన్

సి) ఉమ్మా డి) దైమాబాద్

17. సింధు నాగరికతను 'మూలభారతీయ నాగరికత' అన్నది ఎవరు?

ఎ) వీలర్ బి) సర్ జాన్ మార్షల్

సి) దయారాం సాహ్ని డి) డి.డి. కొశాంబి

18. సింధు లిపికి అతి దగ్గరగా ఉండే లిపి ఏది?

ఎ) మెసపటోమియన్ బి) ఈజిప్ట్

సి) ద్రవిడియన్ డి) అఫ్గానీ

19. సింధు ప్రజల ప్రధాన ఎగుమతులేమిటి?

ఎ) ఆవాలు బి) బార్లీ

సి) వస్త్రాలు, టెర్రకోట వస్తువులు

డి) ఖడ్గాలు

20. సింధు ప్రజలు ఆభరణాల తయారీలో ఉపయోగించని లోహమేది?

ఎ) బంగారం బి) కంచు

సి) తగరం డి) రాగి

జవాబులు	1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15	16	17	18	19	20
	C	C	C	D	C	A	A	B	D	C	B	C	C	C	D	C	B	C	C	C

PDF compression, OCR, web optimization using a watermarked evaluation copy of CVISION PDFCompressor

సామాజిక మార్పులకు ఆర్యులు ఆద్యులు

వెనకేముంది... నీ ముందేముంది అన్న దానికన్నా నీ లోపల ఏముందన్నదే ముఖ్యమంటాడు ఎమర్‌సన్. చరిత్ర ఓ నిరంతర సామాజిక ప్రక్రియ. గతం గుర్తులు, భవిష్యత్ నిగూఢ సంకేతాల అంతర్వాహినిగా వర్తమానం ముందుకు సాగుతుంటుంది. చరిత్రను సరైన కోణంలో అర్థం చేసుకోగలిగితేనే గతాన్ని, భవిష్యత్తును వేర్వేరు ముక్కలుగా చూడటం సాధ్యమవుతుంది. మూడున్నరవేల ఏళ్ల క్రితం సప్తసింధు, గంగా యమునా ప్రాంతాల్లో తిరిగిన సమూహాలు... జాతి జీవనంపై ప్రగాఢమైన ముద్ర వేశాయి. వేదాలు, వర్ణవ్యవస్థ, పురాణాలు, మంత్రతంత్రాలు, ఆశ్రమ ధర్మాలు, యజ్ఞయాగాదులు... ఇలా ఒకటేమిటి వర్తమాన భారత సమాజాన్ని అడుగడుగునా ప్రభావితం చేస్తున్న, ప్రేరణగా నిలుస్తున్న అనేక అంశాలకు ఆద్యమైందిగా ఆర్యుల నాగరికత నిలుస్తోంది.

ఆర్యులు ఎక్కడివారన్న దానిపై ఏకాభిప్రాయం లేదు. ఆర్యులు మధ్యఆసియా ప్రాంతం నుంచి వచ్చారని మాక్స్‌ముల్లర్, ఆర్కిటిక్ ప్రాంతం నుంచి వలస వచ్చారని బాలగంగాధర తిలక్, టిబెట్‌కు చెందినవారని దయానంద సరస్వతి చెప్పిన అభిప్రాయాలపై పెద్దఎత్తున చర్చ సాగుతోంది. అయితే మాక్స్‌ముల్లర్ చెప్పిన మధ్యఆసియా ప్రాంత అభిప్రాయాన్నే ఎక్కువమంది చరిత్రకారులు అంగీకరిస్తున్నారు.

ఆర్యులంతా ఒకే దఫా కట్టకట్టుకొని రాలేదు. క్రీ.పూ. 1500 నాటికి సింధు నదిని దాటి వచ్చి, దాని ఏడు ఉపనదుల ప్రాంతమైన 'సప్తసింధు'లో స్థిరపడ్డారు. ఆర్యుల నాగరికతను రెండు ప్రధాన భాగాలుగా విభజించవచ్చు.

మొదటిది రుగ్వేద నాగరికత. దీనినే తొలివేద కాలం అని అంటారు. ఇది క్రీ.పూ. 1500-1000 మధ్య కాలానికి చెందింది.
రెండోది మలివేద నాగరికత క్రీ.పూ. 1000-600 కాలానికి సంబంధించింది.

రుగ్వేద కాలం

పాలన ఎలా? రుగ్వేద నాగరికత ప్రధానంగా పశుసంపద మీద ఆధారపడింది. వ్యవసాయ పరిజ్ఞానం ఉన్నప్పటికీ అది తక్కువ స్థాయిలోనే జరిగినట్లు తెలుస్తోంది. ఈ కాలంలో పెద్దఎత్తున యుద్ధాలు జరగడానికి కారణం పశుసంపద. యుద్ధ దేవుడైన ఇంద్రుడి కీర్తనలకే రుగ్వేదంలో పాతిక శాతాన్ని కేటాయించారు. చిన్నచిన్న గణరాజ్యాలుగా, తెగలుగా రుగ్వేద సమాజం విభజించి ఉండేది. ఒక్కో గణానికి అధిపతిని 'గణపతి' లేదా 'రాజన్' అని పిలిచేవారు. ఇతనికి పాలనలో పురోహితుడు, సేనాని సహకరించేవారు. పాలనా వ్యవస్థలో గ్రామం చివరిది. అనేక గ్రామాలు కలిసి 'విస్'గా, కొన్ని విస్‌లు కలిసి 'గణం'గా ఉండేది. పాలన వ్యవస్థలో సభ -సమితి అత్యంత కీలకంగా ఉండేవి. సమాజంలోని పెద్దలందరూ సభకు ప్రాతినిధ్యం వహించేవారు. సమితి తెగ మొత్తానికి ప్రాతినిధ్యం వహిస్తుంది.

సమాజం-మతం

రుగ్వేద సమాజం పితృస్వామిక వ్యవస్థను పాటించేది. ఈ కాలంలోనే వర్ణవ్యవస్థ ప్రారంభమైంది. సమాజంలో బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర వర్ణాలుండేవి. స్త్రీలకు పరిపూర్ణ ఎన స్వేచ్ఛను ఇచ్చారు. గోధుమ, బార్లీ వీరి ప్రధాన ఆహారం. వ్యాపార, వాణిజ్యాలు పెద్దఎత్తున జరగలేదు. లావాదేవీలన్నీ చాలావరకు వస్తుమార్పిడి విధానం ద్వారానే కొనసాగాయి. ఆవును మారకంగా కూడా ఉపయోగించారు. బంగారంతో చేసిన 'నిష్క', వెండి పదార్థ ఎన 'శతక'లను కూడా లావాదేవీల్లో వినియోగించినట్లు రుగ్వేదంలో ఉంది. సింధు నాగరికత తరహాలోనే రుగ్వేదకాలంలోనూ ప్రకృతి శక్తులను పూజించారు. ఇంద్రుడు, వరుణుడు, అగ్ని వీరి ప్రధాన దేవతలు. వెలుగును ప్రసాదించే దైవంగా 'సావిత్రి'ని పూజించారు. అనార్య దేవుడైన పశుపతిని సైతం కొలిచారు. రుగ్వేదప్రజలు కొలిచిన ఒకే ఒక స్త్రీ దేవత 'సరస్వతి'.

మలివేద కాలం

ఈ యుగ స్వభావాన్ని గుణాత్మకంగా మార్పుతెచ్చిన అంశం ఇనుమును కనుగొనడం. ఇనుప లోహాన్ని కనుగొనడంతో అడవులను నరకడం, వ్యవసాయం చేయడం సులభ మైంది. ఈ కాలంలోనే ఆర్యులు సప్తసింధు నుంచి గంగా-యమున ప్రాంతానికి విస్తరించారు. వ్యవసాయం వీరి జీవితాన్ని గణనీయంగా ప్రభావితం చేసింది.

చిన్నపాటి గణ రాజ్యాలు అంతరించి.. ప్రాదేశిక రాజ్యాలు ఏర్పడ్డాయి. బలమైన రాజకీయ వ్యవస్థలు ఆవిర్భించాయి. రాజు నిరంకుశుడిగా అవతరించాడు. సభ, సమితి అంతరించాయి. రాజుకు సహకరించే విస్తృత యంత్రాంగం వెలుగులోకొచ్చింది. ప్రజలపై పన్నులు వేయడం మొదలైంది. ఇందుకోసం బగదుగ, బలిసాదక అనే అధికారులను నియమించారు. పెద్దఎత్తున యుద్ధాలు చేయడానికి అనువుగా సిద్ధ సైన్యాలను ఏర్పాటు చేసుకున్నారు.

ఈ కాలంలో సంభవించిన సామాజిక మార్పులు ఎంతో ప్రాధాన్యం సంతరించుకున్నాయి. చాతుర్వర్ణ వ్యవస్థ బలంగా వేళ్లను

PDF compression, OCR, web optimization using a watermarked evaluation copy of CVISION PDFCompressor

కొంది. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులను 'ద్విజులు'గా పరిగణించేవారు. వంశ మూలపురుషుడి పేరు సూచిస్తూ-గోత్ర విధానం కూడా ఈ కాలంలోనే ఆరంభమైంది. మలివేదకాలం నాటికి స్త్రీలకు స్వాతంత్ర్యం తగ్గింది. అంటరానితనానికి మలివేదకాలంలోనే పునాదులుపడ్డాయి.

వ్యవసాయం విస్తరించడం వల్ల మిగులు ఉత్పత్తి పెరిగింది. వ్యాపార, వాణిజ్యాలకు పెట్టుబడులు సులభంగా అందుబాటులోకి వచ్చాయి. బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు వ్యవసాయం నుంచి క్రమంగా తప్పుకొన్నారు. శూద్రులు సేద్యాన్ని చేపట్టడంతో.. వారు ఆర్థికంగా బలపడటం మొదలైంది. పట్టణాలు విపరీతంగా పెరిగాయి.

ఈ కాలాన్ని 'రెండో పట్టణ దశ'గా అభివర్ణించారు. వివిధ 'శ్రేణు'ల ఆధ్వర్యంలో వ్యాపార వాణిజ్యాలు జరిగేవి. కొత్త ఆర్థిక సంస్కృతి సమాజంలో నూతన సంప్రదాయాలు, దేవుళ్లు స్థిరపడటానికి కారణమైంది. ఒక్కో వర్ణానికి ఒక్కో దేవుడు ఆవిర్భవించాడు. బ్రహ్మ, విష్ణు, పరమేశ్వరులు తొలిసారిగా ప్రస్తావనకొచ్చారు. కర్మ, పునర్జన్మ, ఆత్మ, మాత్మ వంటి భావనలు విస్తృతంగా ప్రచారం లోకి వచ్చాయి.

ప్రాక్టీస్ ప్రశ్నలు

1. యుద్ధాల్లో ఆర్యుల విజయానికి దోహదపడిన అంశం?

ఎ) గుర్రపుస్వారీ బి) గదలు
సి) యుద్ధతంత్రం డి) విల్లంబులు

2. చాతుర్వర్ణ వ్యవస్థ ప్రస్తావన ఎందులో ఉంది?

ఎ) శతపథ బ్రాహ్మణం బి) అథర్వణవేదం
సి) రుగ్వేదంలోని పురుష సూక్తం
డి) చాందోగ్య ఉపనిషత్తు

3. 'కృష్ణ ఆయాస్' అంటే?

ఎ) బంగారు బి) వెండి
సి) కంచు డి) ఇనుము

4. వ్యాకరణ శాస్త్రాన్ని రాసిందెవరు?

ఎ) పింగళుడు బి) పాణిని
సి) జైమిని మహర్షి డి) కశ్యపుడు

5.వడ్డీ వ్యాపారం గురించి ఏ బ్రాహ్మణంలో ప్రస్తావించారు?

ఎ) కౌశితకి బ్రాహ్మణం బి) ఐతరేయ బ్రాహ్మణం
సి) శతపథ బ్రాహ్మణం డి) తైత్తిరీయ బ్రాహ్మణం

6. 'నియోగము' అంటే?

ఎ) సంతానంలేని స్త్రీ భర్త సోదరుని ద్వారా సంతానాన్ని పొందడం
బి) తక్కువ కులానికి చెందిన వారిని సమాజం నుంచి బహిష్కరించడం
సి) వేరొక ప్రాంతానికి వెళ్లి వర్తకం చేయడం
డి) ప్రకృతి దేవతలను పూజించడం

7.చేతివృత్తులకు చెందినవారు ఎవరి ఆధ్వర్యంలో పనిచేసేవారు?

ఎ) శ్రేష్ఠి బి) జేష్ఠకుడు
సి) రాజన్ డి) పూషన్

8. ఎందులో 'గోత్రం' గురించిన ప్రస్తావన ఉంది?

ఎ) సామవేదం బి) రుగ్వేదం
సి) యజుర్వేదం డి) అథర్వణ వేదం

9.గాయత్రి మంత్రం ఏ దేవతకు సంబంధించింది?

ఎ) సావిత్రి బి) అమ్మతల్లి
సి) దుర్గ డి) గార్గి

10.మలివేద కాలంలో అత్యంత బలమైన తెగ ఏది?

ఎ) పాంచాల బి) అంగ
సి) కురు డి) విదేహ

11. వడ్లను ఏమని పిలిచేవారు?

ఎ) తిల బి) శ్యమక
సి) మశ డి) వ్రిహి

12. కట్నకానుకల ఆధారంగా జరిగే వివాహాన్ని ఏమంటారు?

ఎ) గాంధర్వ బి) పైశాచ
సి) అసుర డి) దైవ

13. ఉపనిషత్తులు ఎన్ని?

ఎ) 101 బి) 104 సి) 106 డి) 108

14. సంగీతానికి సంబంధించిన ప్రస్తావనలే ఉన్న వేదం?

ఎ) రుగ్వేదం బి) యజుర్వేదం
సి) అథర్వణ వేదం డి) సామవేదం

15. కైవర్తులు అంటే ఎవరు?

ఎ) చర్మకారులు బి) వేటాడేవారు
సి) రథాలు నడిపేవారు డి) కుండలు చేసేవారు

16. రుగ్వేదంలో ఒకే ఒకసారి ప్రస్తావన కొచ్చిన నది ఏది?

ఎ) గోదావరి బి) గంగ
సి) బ్రహ్మపుత్ర డి) యమున

17. దశరాజగణ యుద్ధం ఏ నది ఒడ్డున జరిగింది?

ఎ) రావి బి) బియాస్
సి) సట్లెజ్ డి) సింధు

18. శూద్రులు వేదకాలంలో పూజించిన దేవతలు?

ఎ) బ్రహ్మ బి) విష్ణు
సి) పుషాన్ డి) శివ

19. న్యాయపరిపాలనకు ప్రాచీనకాలంలో ఆధార భూతమేది?

ఎ) జ్యోతిషం బి) మనుధర్మశాస్త్రం
సి) నిరుక్తం డి) శిక్ష

20. యోగ సూత్రాలను ఎవరు రాశారు?

ఎ) పాణిని బి) గర్గుడు
సి) యాస్కుడు డి) పతంజలి

జవాబులు	1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15	16	17	18	19	20
	A	C	D	B	C	A	B	D	A	C	D	C	D	D	A	B	A	C	B	D

PDF compression, OCR, web optimization using a watermarked evaluation copy of CVISION PDFCompressor

మగధ సామ్రాజ్యం

భారతదేశానికి తొట్టతొలి మహా సామ్రాజ్యమేదన్న ప్రశ్నకు సమాధానం.... మగధ. క్రీ.పూ. ఆరో శతాబ్దం నాటి పదహారు మహాజనపదాల్లో రాజకీయంగా అత్యున్నత దశకు చేరుకొన్న మగధను హర్యంక, శిశునాగ, నంద, మౌర్య వంశాలు పాలించాయి. గంగా యమునా నదీ మైదానంలోని సారవంతమైన భూములు, అపారమైన ఖనిజసంపద, తిరుగులేని గజబలం, వంశపారంపర్య రాజరికం వంటివి మగధ విజృంభణకు దోహదంచేసిన అంశాలు. చుట్టూ బ్రహ్మాండమైన పర్వతశ్రేణులు, సోనేరి నదీతీరంలో సహజ సిద్ధమైన ప్రకృతి రక్షణ కవచాల మధ్య రాజగృహం, పాటలీపుత్రాలు మగధ రాజధానులుగా భాసిల్లాయి. అపారమైన గజబలం మగధ విజృంభణకు దోహదం చేసిన మరో ముఖ్యాంశం. హర్యంక వంశంలో బిందుసారుడు, అజాతశత్రువు అత్యంత పేరెన్నికగన్న రాజులు. శిశునాగుడి ఆధ్వర్యంలో ప్రారంభమైందే శిశునాగవంశం. దీని తర్వాత మహాపద్మనందుడి నేతృత్వంలో నంద వంశపాలన మొదలైంది. ఈయన హయాంలో మగధ సామ్రాజ్యం ఉత్తరాన సట్లెజ్ నది నుంచి దక్షిణాన గోదావరి నది వరకు విస్తరించినట్లు తెలుస్తోంది. ఉత్తర భారతాన్ని ఏకచ్ఛత్రాధిపత్యం కిందకు తీసుకువచ్చిన తొలి చక్రవర్తిగా మహాపద్మనందుడిని చరిత్రకారులు పరిగణిస్తారు. చివరి నందరాజైన ధననందుడిని క్రీ.పూ. 322లో చాణుక్యుడి సహాయంతో మౌర్యచంద్ర గుప్తుడు ఓడించి మౌర్య సామ్రాజ్య స్థాపన చేయడంతో చరిత్రలో ఓ మహోద్విగ్న ఘట్టానికి తెరలేచింది.

మౌర్యులు – పాలన

తొలిసారిగా సువిశాల సామ్రాజ్యాన్ని స్థాపించడమే కాక, దేశానికి మొట్టమొదటి లిఖితపూర్వక ఆధారాలను అందించినవారు మౌర్యులు. మౌర్యుల గురించి మనకు తెలియజేస్తున్న ఆధారాల్లో కౌటిల్యుడి అర్థశాస్త్రం, గ్రీకుల రాయబారి మెగస్తనీసు రచించిన ఇండికా, విశాఖదత్తుని ముద్రారాక్షసం, బౌద్ధ – జైన మత గ్రంథాలు, అశోకుడి శాసనాలు ప్రధానమైనవి. ముద్రించిన నాణేలను తొలిసారిగా ప్రవేశపెట్టింది మౌర్యులే. మౌర్యుల పాలన పూర్తిగా కేంద్రీకృతమైన పద్ధతిలో సాగింది. చక్రవర్తే సర్వోన్నత అధికారి. పాలనలో ఆయనకు మంత్రి పరిషత్ సహకరించేది. చక్రవర్తికి తోడ్పాటునందించేందుకు కేంద్ర స్థాయిలోని ప్రభుత్వ యంత్రాంగంలో 27 శాఖలు ఉండేవి. కేంద్ర స్థాయిలో 'తీర్థులు' అనే అధికారులుండేవారు. భూమిశిస్తు వ్యవహారాలు చూసే 'సమాహర్త' ఖజానా బాధ్యతలు నిర్వర్తించే 'సంగ్రహిత్రి' వీరిలో అత్యంత ముఖ్యులు. మౌర్య సామ్రాజ్యాన్ని నాలుగు ప్రధాన ప్రాంతాలుగా విభజించారు. పశ్చిమ ప్రాంతానికి తక్షశిల, ఉత్తర ప్రాంతానికి ఉజ్జయిని, దక్షిణానికి సువర్ణగిరి, తూర్పునకు తోసలి రాజధానులు. కుమార అమార్త్యులు వీటికి పాలనాధ్యక్షులు. ప్రాంతీయస్థాయిలో భూమిశిస్తు అధికారిగా ప్రాదేశిక, శిస్తు మదింపు చేయడం కోసం రాజుక, వసూలు చేయడం కోసం యుక్త అనే అధికారులు ఉండేవారు. పురుష అనే అధికారి కేంద్ర, ప్రాంతీయ ప్రభుత్వాలకు సమాచారాన్ని అందించేవాడు. పాలనలో చిట్టచివరి భాగం గ్రామం. దీనికి గ్రామణి పాలనాధికారిగా వ్యవహరించేవాడు. సైనిక, న్యాయపాలన కచ్చితమైన ప్రాతిపదికన జరిగేవి. ఇక భూమిశిస్తు విషయానికొస్తే పంటలో నాలుగో వంతు వసూలు చేసేవారు. అటవీ సంపదపై పన్నును 'హిరణ్య'గా వ్యవహరించేవారు. నేరుగా రాజ్యం అజమాయిషీలో ఉన్న భూములను 'సీతభూముల'ని, వ్యవసాయ కుటుంబాల ఆధీనంలోని భూములను 'కుటుంబ క్షేత్రాల'ని పిలిచేవారు. ఈ కాలంలో వ్యవసాయ రంగంలో బానిసలను ఉపయోగించినట్లు తెలుస్తోంది. ఇందుకోసం 'వెస్టివందక' అనే ఉద్యోగిని ప్రత్యేకంగా నియమించారు.

మౌర్యులు – సమాజం

ఈ కాలంలో సామాజిక జీవనానికి వర్ణ వ్యవస్థే ఆధారం. ప్రధానంగా బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులన్న ప్రాతిపదికమీదే సమాజం విభజితమైనా–దిగువస్థాయిలో మరికొన్ని కొత్త కులాలు వచ్చి చేరినట్లు తెలుస్తోంది. వ్యవసాయం, వ్యాపార వాణిజ్యాలు మౌర్యుల కాలం నాటి ప్రజల ప్రధాన వ్యాపకాలు. వైదిక మతం ప్రాధాన్యాన్ని కోల్పోయి – జైన, అజీవక, బౌద్ధ మతాలు విశేష ప్రజాదరణను పొందాయి. చంద్రగుప్తమౌర్యుడు జైనమతాన్ని, బిందుసారుడు అజీవక మతాశాఖను, అశోకుడు బౌద్ధమతాన్ని స్వీకరించి ఆదరించారు. అశోకుడి కాలంలో మౌర్య సామ్రాజ్యం అత్యున్నత దశకు చేరుకొంది.

అశోకుడు – ధర్మ మతం

వైదిక మత సిద్ధాంతాల వల్ల వివిధ కులాలు, వర్గాల మధ్య వైషమ్యాలు పెరిగి అంతర్గత సమస్యలు పెచ్చరిల్లాయి. భిన్న మతాల విభేదాలు రాజుకున్నాయి. వైషమ్యం ప్రబలింది. ఈ పరిస్థితులు ఇలా ఉంటే – మరోవంక కళింగ యుద్ధం నేపథ్యం అశోకుడిని పూర్తిగా అంతర్ముఖుడిని చేసింది. మతాలకు అతీతమైన సామాజిక ధర్మాన్ని ప్రవేశపెట్టాలన్న ఆలోచనలను ఆయనలో రేకెత్తించింది. దయ, దాతృత్వం, సహనం, అహింస, సంక్షేమం ప్రాతిపదికలుగా అశోకుడు ధర్మ విధానాన్ని ప్రకటించాడు. ఈ ప్రధాన సూత్రాలకు అనుగుణంగానే

PDF compression, OCR, web optimization using a watermarked evaluation copy of CVISION PDFCompressor

ఆయన పాలన కూడా జనరంజకంగా సాగింది. ధర్మాన్ని ప్రచారం చేసేందుకు అశోకుడు ధర్మమహామాత్రులను నియమించాడు. జంతు బలులను నిషేధించాడు. సామ్రాజ్య విస్తరణకు పూర్తిగా స్వస్తి పలికాడు. అశోకుడి ధర్మవిధానం ఆయన తర్వాత అంతరించి పోవడానికి.. అది ఆనాటి కాలమాన పరిస్థితుల కంటే ఎంతో ముందుండటమే కారణమని చరిత్రకారులు అభిప్రాయపడతారు. అశోకుడి తర్వాత మౌర్య సామ్రాజ్యం క్రమంగా పతనావస్థకు చేరింది. మౌర్య వంశంలో చివరివాడైన బృహద్రదుడిని బ్రాహ్మణ సేనాని పుష్యమిత్రుడు సంహరించడంతో మహాసామ్రాజ్యం పతనమైందని చరిత్రకారుల అభిప్రాయం.

ప్రాక్టీస్ ప్రశ్నలు

1. కౌటిల్యుడి అర్థశాస్త్రాన్ని 1906లో గుర్తించి ఆంగ్లంలోకి తర్జుమా చేసింది ఎవరు?
ఎ) మాక్స్ ముల్లర్ బి) శ్యామశాస్త్రి
సి) వి.డి. మహాజన్ డి) కొశాంబి

2. మౌర్యుల పాలన కాలంలో భూమిశిస్తు విధానాన్ని తెలుసుకోవడానికి ఉపకరించే శాసనం?
ఎ) రుమ్మిండై స్తంభ శాసనం బి) ఎర్రగుడి శాసనం
సి) హాథిగుంఫా శాసనం డి) జునాగఢ్ శాసనం

3. ఏ శాసనంలో అశోకుడు తనను తాను ధర్మాశోకుడిగా ప్రకటించుకున్నాడు?
ఎ) 13వ రాతి శాసనం బి) 4వ చిన్నరాతి శాసనం
సి) సారనాథ్ స్తంభ శాసనం డి) ఎర్రగుడి శాసనం

4. మౌర్యుల పరిపాలనలో కేంద్రస్థాయి పాలన యంత్రాంగంలో అధ్యక్షుడు లేని శాఖ ఏది?
ఎ) భూమిశిస్తు బి) సైన్యం
సి) ఖజానా డి) మత్స్య

5. మౌర్యుల న్యాయపాలనకు ప్రధాన ఆధారం?
ఎ) అర్థశాస్త్రం బి) శుక్రనీతి
సి) ఉపనిషత్తులు డి) వైదిక మతం

6. నాగలిపై వేసిన పన్నును ఏమని పిలుస్తారు?
ఎ) హిరణ్య బి) ప్రజ
సి) హులివకార డి) భాగ

7. ఖనిజ పరిశ్రమలను పర్యవేక్షించే అధికారిని ఏమని పిలుస్తారు?
ఎ) అకరాధ్యక్ష బి) పౌతువాధ్యక్ష
సి) రూపదర్శక డి) స్థలాధ్యక్ష

8. తోల, రూప అనేవి?
ఎ) బంగారు, వెండి నాణేలు బి) కంచు, రాగి నాణేలు
సి) భూమి శిస్తులు
డి) మౌర్యుల కాలంనాటి శిక్షలు

9. వర్తక వాణిజ్యాలు ఎవరి అధీనంలో ఉంటాయి?
ఎ) ఫణాధ్యక్ష బి) స్థలాధ్యక్ష
సి) వార్తాధ్యక్ష డి) అమాత్య

10. అశోకుడికి బౌద్ధమతం ఇప్పించిన గురువు?
ఎ) మొగలిపుత్తతిస్స బి) ఉపగుప్తుడు
సి) సహదేవుడు డి) సంఘమిత్ర

11. అశోకుడి శాసనాల్లో ఉపయోగించిన భాష, లిపి ఏవి?
ఎ) ప్రాకృతం, బ్రహ్మి బి) పాళి, అర్ధమాగధి
సి) సంస్కృతం, పాళి డి) బ్రహ్మి, సంస్కృతం

12. స్తంభ శాసనాల సంస్కృతిని మౌర్యులు ఎవరి వద్ద నుంచి గ్రహించారు?
ఎ) రోమనులు బి) గ్రీకులు
సి) పర్షియన్లు డి) చైనీయులు

13. మౌర్యుల రాజచిహ్నం?
ఎ) పులి బి) సింహం
సి) ఏనుగు డి) నెమలి

14. భారతీయ సమాజంలో ఏడు కులాలు ఉన్నాయని చెప్పింది?
ఎ) కౌటిల్యుడు బి) మెగస్తనీసు
సి) విశాఖదత్తుడు డి) జాతక కథలు

15. ధర్మస్థేయ, కంటక శోధన అనేవి?
ఎ) న్యాయస్థానాలు బి) సైన్య విభాగాలు
సి) మత ప్రచార సంస్థలు డి) రెవెన్యూ సంస్థలు

జవాబులు	1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15
	B	A	C	D	B	C	A	A	A	B	A	B	D	B	A

PDF compression, OCR, web optimization using a watermarked evaluation copy of CVISION PDFCompressor

చరిత్రలో స్వర్ణయుగ రాజ్యం - గుప్తులు

మౌర్య సామ్రాజ్య పతనానంతరం దాని శిథిలాలపై ఎన్నో చిన్న, పెద్ద రాజ్యాలు ఆవిర్భవించాయి. మగధ మహాసామ్రాజ్యంపై మౌర్యుల స్థాయిలో ఏకమొత్తంగా ఎవరూ పట్టు సాధించలేకపోయారు. మౌర్యుల ఆఖరి రాజైన బృహద్రథుడిని వధించి పుష్యమిత్ర శుంగుడు శుంగ వంశాన్ని స్థాపించాడు. కేవలం మౌర్య సామ్రాజ్య తూర్పుభాగంపై మాత్రమే శుంగవంశం అజమాయిషీ చెలాయించగలిగింది. చివరి శుంగరాజైన దేవాభూతిని అతని మంత్రి వాసుదేవ కణ్వుడు క్రీ.పూ. 75లో వధించి కణ్వ సామ్రాజ్యాన్ని నెలకొల్పాడు. ఇదే సమయంలో కళింగ(ఒరిస్సా)ను కేంద్రంగా చేసుకొని చేదివంశం పాలన ప్రారంభమైంది. ఈ వంశంలో మూడోరాజైన ఖారవేలుడు అత్యంత ప్రసిద్ధుడు. భువనేశ్వర్‌కు సమీపంలోని ఉదయగిరి కొండ గుహల్లోని హథిగుంఫా శాసనం ఖారవేలుడి గొప్పతనాన్ని, విజయాలను చెబుతోంది. జైన మతాభిమాని అయిన ఖారవేలుడు కుమారగిరిపైన జైనపరిషత్‌ను ఏర్పాటు చేశాడు. ఖారవేలుడి అనంతరం చేది వంశ చరిత్ర సమాప్తమైంది. మరోవంక బాక్ట్రియా నుంచి వచ్చి భారత వాయవ్య ప్రాంతాల్లో సామ్రాజ్య స్థాపన చేసినవారు ఇండో గ్రీకులు. వీరిలో అత్యంత ప్రసిద్ధుడు మినాండర్. ఈయననే బౌద్ధ గ్రంథాల్లో 'మిళిందుడు' అని వ్యవహరించారు. పాళిభాషలోని 'మిళిందపన్హ' (మినాండర్ ప్రశ్నలకు- బౌద్ధ గురువు నాగసేనుడి జవాబులు ఉన్న గ్రంథం) ఈయన గురించి వివరిస్తోంది. క్రీ.పూ. 50లో శకుల చేతిలో ఓడిపోవడంతో ఇండోగ్రీకుల కథ ముగిసింది. శకులలో మొదటి రాజు మావుస్. తక్షశిల రాజధానిగా ఈయన పాలన సాగించాడు. ఇతనికి 'రాజాధి రాజు' అనే బిరుదు ఉంది. శకుల అనంతరం పార్థియన్లు (పహ్లవులు) పాలించారు. ఈ మధ్యకాలంలో అత్యంత కీలకమైన ఘట్టం కుషాణుల పాలన. వీరిలో అగ్రగణ్యుడు కనిష్కుడు. క్రీ.శ.78న సింహాసనాన్ని అధిష్టించి 'శఖ' యుగాన్ని ఆరంభించాడు. పురుషపురం రాజధానిగా కనిష్కుడి పాలన సాగింది. అశ్వఘోషుడి ప్రోత్సాహంతో బౌద్ధమతాన్ని స్వీకరించి 'నాలుగో బౌద్ధ సంగీతి'ని నిర్వహించాడు. ఇందులోనే బౌద్ధమతం హీనయాన, మహాయాన అనే రెండు శాఖలుగా చీలిపోయింది. కార్ధమాక రాజులు కుషాణుల సమకాలికులు. వీరిలో అగ్రగణ్యుడు చస్తమనుడి మనుమడైన రుద్రదాముడు. గిర్నార్ శాసనంలో రుద్రదాముడి గురించి వర్ణించారు. సౌరాష్ట్రలో మౌర్యులు నిర్మించిన సుదర్శన తటాకాన్ని బాగుచేయించిన రాజు ఇతడు. మూడో రుద్రసింహుడిని క్రీ.శ. 388లో గుప్తరాజైన రెండో చంద్రగుప్తుడు వధించడంతో కార్ధమాక వంశం కథ ముగిసింది.

గుప్త యుగం

గుప్తుల గురించి మనకు తెలియచెబుతున్న చారిత్రక ఆధారాలకు కొదవ లేదు. గ్రంథ, పురావస్తు ఆధారాలు గుప్తుల గురించి చెప్పుకోదగిన సమాచారాన్నే అందిస్తున్నాయి. ధర్మశాస్త్రాలు, స్మృతుల ఆధారంగా గుప్తుల కాలంనాటి న్యాయవ్యవస్థ తీరుతెన్నులను -కాళిదాసు, విశాఖదత్తుడు, విష్ణేశ్వరుడు, కమందకుడు వంటివారు రచించిన గ్రంథాల ఆధారంగా అప్పటి సామాజిక వ్యవస్థలోని సంక్లిష్టతలను తెలుసుకోవచ్చు. ఇక గుప్తుల నాణేలు, వారు వేసిన శాసనాలు చరిత్రకారులకు అమితంగా ఉపయోగపడుతున్నాయి. మరీ ముఖ్యంగా రెండో చంద్రగుప్తుడు విక్రమాదిత్యుడు వేయించిన మెహ్రౌళీ స్తంభ శాసనం, హరిసేనుడు రచించిన 'అలహాబాద్ ప్రశస్థి' గుప్తుల గురించి విపులంగా తెలియజేస్తున్నాయి.

గుప్తులు ఏ ప్రాంతానికి చెందినవారన్న అంశంపై ఏకాభిప్రాయం లేకున్నా-బెంగాల్‌లో కుషాణుల సామంతులుగా వీరి రాజకీయ చరిత్ర ప్రారంభమైందని తెలుస్తోంది. గుప్తుల చరిత్రలో శ్రీగుప్తుడిని తొలి పాలకుడిగా పరిగణిస్తారు. ఆయన అనంతరం 'రాజాధిరాజ' బిరుదుతో ఘటోత్కచ గుప్తుడు పాలించాడు. గుప్తుల పాలన ప్రత్యేకతను సంతరించుకొని, స్వతంత్ర రాజవంశంగా అధికారంలోకి రావడం మాత్రం క్రీ.శ. 320లో మొదటి చంద్రగుప్తుడితోనే ప్రారంభమైంది. మగధ రాజ్యంలో అత్యంత బలమైన లిచ్ఛవీల రాజకుమార్తె కుమారదేవిని వివాహం చేసుకోవడంతో పాటలీపుత్రం గుప్తుల ఏలుబడిలోకి వెళ్లింది. జ్యేష్ఠ వారసత్వానికి వ్యతిరేకంగా మొదటి చంద్రగుప్తుడు సముద్రగుప్తుడిని చక్రవర్తిగా నియమించాడు. దండయాత్రల ద్వారా సముద్రగుప్తుడు గుప్త సామ్రాజ్యాన్ని దేశం నలుమూలలా విస్తరింపచేశాడు. ఆర్యావర్త దండయాత్ర ద్వారా మధ్య భారతదేశాన్ని, దక్షిణాన 12 మంది రాజులను జయించడం ద్వారా దక్షిణాదిని సముద్రగుప్తుడు తన అజమాయిషీలోకి తెచ్చుకున్నాడని అందుబాటులోని ఆధారాలు తెలుపుతున్నాయి. ఈయన తదనంతరం పాలన పగ్గాల చేపట్టిన రెండో చంద్రగుప్తుడు శకులపై చిరస్మరణీయ విజయాన్ని సాధించి 'శకారి' అన్న బిరుదును పొందాడు. రెండో చంద్రగుప్తుడి కొలువులో 'నవరత్నాలు'గా పేరుగాంచిన మేధావులు కొలువు దీరినట్లు తెలుస్తోంది. రెండో చంద్రగుప్తుడి అనంతరం కుమారగుప్తుడి హయాంలో గుప్తుల ప్రాభవం కొడిగట్టడం ప్రారంభమై, స్కంధగుప్తుడితో పతాన వస్థకు చేరింది. తెల్లహూణుల దండయాత్రలు గుప్తుల సామ్రాజ్యానికి తూట్లు పొడిచాయి.

పాలన-సమాజం

రాజ్యానికి రాజు సర్వాధికారి. దైనందిన పాలనలో ఆయనకు తోడ్పడేందుకు మంత్రి పరిషత్తు ఉండేది. పాలన సౌలభ్యం కోసం రాజ్యాన్ని భుక్తులుగా, విషయాలుగా, మండలాలుగా విభజించారు. గ్రామం

PDF compression, OCR, web optimization using a watermarked evaluation copy of CVISION PDFCompressor

చివరి పాలన విభాగం. భూమిశిస్తు రాజ్యానికి ప్రధానాదాయం. పండిన పంటలో సాధారణంగా 1/6 వంతును శిస్తుగా వసూలు చేసేవారు. సైనిక, గూఢచార వ్యవస్థలు అత్యంత పటిష్టంగా ఉండేవి.

గుప్తుల కాలంనాటికి సమాజంలో వర్ణవ్యవస్థ బలంగా వేళ్లూనుకొంది. మనుధర్మ శాస్త్రం ఆధారంగా న్యాయవ్యవస్థ కొనసాగింది. కింది కులాలలో పలు ఉపకులాలు పుట్టుకొచ్చాయి. విజ్ఞాన, గణిత, ఖగోళ, జోతిష శాస్త్రాలకు గుప్తులు పెద్దపీట వేశారు. దశాంశ పద్ధతి వినియోగంలో ఉండేది. నలంద విశ్వవిద్యాలయం ప్రధానకేంద్రంగా ఉండేది. హుయాన్‌త్సాంగ్, ఇత్సింగ్ వంటి వారు సైతం ఇక్కడ కొంత కాలం పాటు ఉండి విజ్ఞాన సముపార్జన చేసినట్లు తెలుస్తోంది. శ్రేణుల నేతృత్వంలో వాణిజ్యం జోరుగా సాగింది. ఖనిజ పరిశ్రమ ప్రాచుర్యం పొందింది. వస్త్ర పరిశ్రమ కళ్లు చెదిరే స్థాయిలో అభివృద్ధి చెందింది. వీరి కాలాన్ని స్వర్ణయుగంగా కీర్తించటంపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఆర్థిక అసమానతలు తీవ్రం కావటం, వర్ణ వివక్ష వేయితల లతో విస్తరించటం వంటివి ప్రతికూలతలు. అయితే వాస్తు, కళా, సారస్వత రంగాల్లో సాధించిన ప్రగతి గుప్తుల కాలాన్ని స్వర్ణయుగం అని కొనియాడదగ్గ స్థాయిలో ఉంది.

ప్రాక్టీస్ ప్రశ్నలు

1. దేశంలో తొలిసారిగా వెండి నాణేలను తయారుచేసిందెవరు?
ఎ) కుషాణులు బి) వాకాటకులు
సి) గుప్తులు డి) శకులు

2. గుప్తుల అర్థశాస్త్రంగా ప్రఖ్యాతి పొందిన గ్రంథం ఏది?
ఎ) విశాఖ దత్తుడి దేవీ చంద్రగుప్త
బి) సోమదేవుడి కథాసరిత్సాంగరం
సి) విజ్ఞేశ్వరుడి మితాక్షర
డి) కమందకుడి నీతిసారం

3. దేశ చరిత్రలో సతీసహగమన ఆచారంపై లభ్య మైన మొట్టమొదటి లిఖితపూర్వక శాసనం?
ఎ) మెహ్రౌళీ స్తంభ శాసనం బి) అలహాబాద్ ప్రశస్తి
సి) భానుగుప్తుడి ఈరన్ తామ్రశాసనం
డి) జునాఘడ్ శాసనం

4. గుప్తుల కాలంనాటి అధికార భాష?
ఎ) పాళి బి) సంస్కృతం
సి) అర్ధమాగ.) ప్రాకృతం

5. సింహం బొమ్మ ఉన్న నాణేలను వేయించిన రాజెవరు?
ఎ) స్కంధగుప్తుడు బి) రెండో చంద్రగుప్తుడు
సి) సముద్రగుప్తుడు డి) రామగుప్తుడు

6. బృహత్‌కథను రచించింది ఎవరు?
ఎ) క్షేమేంద్రుడు బి) సుబంధుడు
సి) గుణాడ్యుడు డి) బిల్హణుడు

7. నేరస్థుడి నుంచి నిజాలు చెప్పించేందుకు చిత్రహింసలు పెట్టేవారన్న విషయం దేనిద్వారా తెలుస్తోంది?
ఎ) స్కంధగుప్తుడి నౌగఢ్ శాసనం
బి) హాలుడి గాథాసప్తశతి
సి) జయదేవుడి గీతగోవిందం
డి) మెహ్రౌళీ స్తంభ శాసనం

8. గుప్తుల కాలంలో సైన్యాధ్యక్షుడిని ఏమని పిలిచేవారు?
ఎ) మహాపిలుపతి బి) బలాధికర్నిక
సి) కరణిక డి) అవస్థిక

9. గుప్తుల రాజశాసనాలపై తప్పనిసరిగా ఉండే గుర్తు?
ఎ) నెమలి బి) సింహం
సి) గరుడ డి) ఏనుగు

10. వెండి నాణేలను ఏమని వ్యవహరించేవారు?
ఎ) రూప్యక బి) నిష్క
సి) శత డి) కారీ

11. రెండో చంద్రగుప్తుడు రచించిన గ్రంథం?
ఎ) దశగీతిక బి) గంధ మాధవ
సి) సిద్ధాంత శిరోమణి డి) కిరాతార్జునీయం

12. నివి ధర్మ అంటే?
ఎ) శాశ్వత భూదానం బి) తాత్కాలిక భూదానం
సి) పాలనపరమైన హక్కులు లేని భూదానం
డి) బీడు భూములను మాత్రమే దానం చేయటం

13. వ్యాపారులపై విధించే పన్నును ఏమంటారు?
ఎ) హిరణ్య బి) శుల్క
సి) హాలివకర డి) భోగ

14. గుప్తుల కాలంలో మంత్రి పరిషత్తులో స్థానం లేనిది ఎవరికి?
ఎ) మహా దండనాయక బి) మహా సంధి విగ్రహిక
సి) ప్రతిపాల డి) మహాబలాధికృత

15. గుప్తుల కాలంలో ఏ దేశంతో భారత్‌కు వాణిజ్య సంబంధాలు లేవు?
ఎ) రోమ్ బి) శ్రీలంక
సి) గ్రీస్ డి) చైనా

జవాబులు	1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15
	A	D	C	B	B	C	A	B	C	A	B	A	B	C	C

PDF compression, OCR, web optimization using a watermarked evaluation copy of CVISION PDFCompressor

ఢిల్లీ సుల్తానుల పరిపాలన

ఉత్తర భారతదేశం రాజకీయంగా క్రీ.శ. 750 నుంచి 1200 వరకు ముక్కలు చెక్కలుగా ఉంది. ఈ రాజకీయ అనిశ్చితిని మంచి అవకాశంగా తీసుకుని మొదట అరబ్బుల దండయాత్రలు చేశారు. ఆ తర్వాత ఘజనీ మహమ్మద్, ఘోరీ ఈ దేశంపై దాడి చేశారు. మూడు వందల ఏళ్లుగా జరిగిన దండయాత్రలు ఒక తీరైన రాజకీయ రూపాన్ని సంతరించుకొని క్రీ.శ. 1206 నాటికి దేశంలో ఢిల్లీ సుల్తానుల పాలన ప్రారంభమైంది. క్రీ.శ. 1526 వరకు ఢిల్లీ సుల్తానుల పాలన అవిచ్ఛిన్నంగా సాగింది. ఢిల్లీ సుల్తానుల్లో మొదట పాలించినవారు బానిస వంశస్థులు.

కుతుబుద్దీన్ ఐబక్ (1206-10)

భారతదేశంలో తొలి స్వతంత్ర ముస్లిం పాలకుడు. బానిస వంశ స్థాపకుడైన ఈయన పాలన పగ్గాలు చేపట్టిన నాలుగేళ్లకే 'పోలో' ఆటలాడుతూ మరణించాడు. ఐబక్ తర్వాత ఆయన కుమారుడు ఆరామ్ బక్ష్ (1210-11) ఏడాది కాలం పాలించాడు.

ఇల్టుట్‌మిష్ (1211-36)

కుతుబుద్దీన్ ఐబక్ అల్లుడైన ఇల్టుట్‌మిష్ ఆరామ్ బక్ష్‌ను పడదోసి రాజ్యపాలన చేపట్టాడు. ముల్తాన్, సింధ్, బీహార్, బెంగాల్ ప్రాంతాలను ఢిల్లీ సుల్తానత్ పాలన ఛత్రాచ్ఛాయ కిందకు తీసుకువచ్చిన గొప్ప యోధుడు. అబ్బాసిద్ ఖలీఫా నుంచి 'మన్సూర్' పత్రాలను పొంది, రాజరికానికి చట్టబద్ధతను కల్పించుకున్న మొదటి వ్యక్తి

ద్దగా రాజకీయ సామర్థ్యం లేని రుక్నుద్దీన్ (ఏప్రిల్-నవంబర్, 1236) ఇల్టుట్‌మిష్ అనంతరం పాలన పగ్గాలు చేపట్టాడు. ఇల్టుట్‌మిష్ మరో కుమారుడు అవధ్‌లో చేసిన తిరుగుబాటును అణచివేయడానికి రుక్నుద్దీన్ వెళ్లినప్పుడు, అతని సోదరి రజియా దండెత్తి ఢిల్లీ పీఠాన్ని హస్తగతం చేసుకుంది. 'చిహల్‌గని' రాజకీయాలను సమర్థంగా ఎదుర్కొని కొంతకాలంపాటు పాలించింది. 1240లో దుండగుల దాడిలో రజియా, ఆమె భర్త అల్తునియా హతమయ్యారు. ఆమె తర్వాత బ్రహ్మ్ షా, మసూద్ షా, నాసిరుద్దీన్ మహమ్మద్‌లు ఢిల్లీ పీఠాన్ని అధిరోహించి 1266 వరకు పాలించారు.

బాల్బన్ (1266-87)

నసీరుద్దీన్‌కు సంతానం లేకపోవడంతో ఢిల్లీ సుల్తాన్‌గా బాల్బన్ సింహాసనాన్ని అధిష్టించాడు. బానిస వంశ పాలకుల్లో అత్యంత సమర్థుడు ఘియాజుద్దీన్ బాల్బన్. శక్తిమంతమైన సైన్యాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, గంగా యమున మైదానం-ఢిల్లీ ప్రాంతాలను అదుపులో ఉంచి, నలభైమంది సర్దారుల కూటమి అయిన చిహల్ గనీని నిర్మూలించాడు. బెంగాల్‌లో తిరుగుబాటును అణచివేయడమే కాక, మంగోలులను తిప్పికొట్టి బాల్బన్ తిరుగులేని నాయకుడిగా ఆవిర్భవించాడు. రాజరికానికి దైవదత్తమన్న హోదాను కట్టబెట్టాడు. తన నాణేలపై ఖలీఫా పేరు ముద్రించాడు. బాల్బన్ అనంతరం ఆయన పెద్ద కుమారుడు కైకుబాద్ మూడేళ్లపాటు ఢిల్లీని పాలించినప్పటికీ.. వ్యక్తిగత బలహీనతలను అధిగమించలేకపోయాడు. చివరికి ఖిల్జీల చేతిలో 1290లో హతమయ్యాడు.

జలాలుద్దీన్ ఖిల్జీ(1290-1296)తో ఖీల్జీ వంశపాలన ఆరంభమైంది. ఆ సమయంలో అల్లాఉద్దీన్ ఖిల్జీ కారా గవర్నర్‌గా పాలన బాధ్యతలు నిర్వహించాడు. 1296లో జలాలుద్దీన్‌ను కారాకు రప్పించి, హతమార్చడంతో అల్లాఉద్దీన్ ఖిల్జీ పాలన మొదలైంది.

అల్లాఉద్దీన్ ఖిల్జీ (1296-1316)

ఢిల్లీ సుల్తానులందరిలోనూ అత్యంత సమర్థుడిగా పేరొంది, సమర్థ సైన్యంతో సుల్తానత్ కీర్తి ప్రతిష్ఠలను నలుదిశలా వ్యాపింపచేసిన చక్రవర్తిగా అల్లాఉద్దీన్ ఖిల్జీ సుప్రసిద్ధుడు. ఖిల్జీ పేరును చరిత్రలో శాశ్వతంగా నిలిపే అంశం... ఈయన తీసుకువచ్చిన మార్కెట్ సంస్కరణలు. తక్కువ జీతాలతో ఎక్కువ సైన్యాన్ని పోషించడం సాధ్యంకాదని గ్రహించిన ఖిల్జీ- మార్కెట్లో వివిధ వస్తువుల ధరలను తగ్గించి సైనికుల జీవన ప్రమాణాలు పెరగడానికి కారణమయ్యాడు. నిత్యావసరాల ధరలను ముందే నిర్ణయించి కచ్చితమైన ధరల పట్టికలను తయారు చేయించాడు. నిబంధనలు కచ్చితంగా అమలు జరిగేలా చర్యలు తీసుకున్నాడు. రెవెన్యూ పాలనలోనూ మార్పులను ప్రవేశపెట్టాడు. భూమిని రైతుల ఎదుటే సర్వే చేయించి శిస్తు అంచనాలు వేసే పద్ధతిని మొదలుపెట్టాడు. ప్రభుత్వ భూమిశిస్తు వాటా యాభై శాతంగా ఉండేది. రైతులపై అంతకుముందు ఉన్న వృథా పన్నులను, శిస్తులను రద్దు చేశాడు. ఉలేమాలకు, మతపరమైన సంస్థలకు ఇచ్చిన భూములను వెనక్కి తీసుకున్నాడు. శక్తిమంతమైన గూఢచారి వ్యవస్థను, తిరుగులేని సైనిక శక్తిని అల్లాఉద్దీన్ ఏర్పాటు చేసుకున్నాడు. ఫలితంగా తన పాలనలోని ఏ దశలోనూ రాజ్యంపై అల్లాఉద్దీన్ పట్టు కోల్పోలేదు.

అల్లాఉద్దీన్ అనంతరం ముబారక్(1316-20), ఆ తర్వాత ఖుస్రూలతో ఖిల్జీల పాలన ముగిసింది. ఖుస్రూను చంపి, గాజీ మాలిక్

PDF compression, OCR, web optimization using a watermarked evaluation copy of CVISION PDFCompressor

గియాసుద్దీన్ తుగ్లక్ పేరిట ఢిల్లీ పీఠాన్ని అధిరోహించాడు.

తుగ్లక్‌లు

ఘియాసుద్దీన్ తుగ్లక్ (1320-25) మరణానంతరం ఉలుఘ్‌ఖాన్ పాలన చేపట్టాడు. మహమ్మద్ బిన్ తుగ్లక్ (1325-51) పేరిట ఆయన సాగించిన పాలన భారతదేశ చరిత్రలోనే అత్యంత వివాదాస్పద మైంది. సమకాలీన మధ్యయుగ పాలకుల్లోని దుర్గుణాలు ఈయనలో కనిపించవు. ఖలీఫా ఉనికిని, ఆధిపత్యాన్ని ఈయన గుర్తించలేదు. కానీ పాలన చివరి రోజుల్లో తుగ్లక్ తన అభిప్రాయాలను మార్చుకుని ఖలీఫా పేరును నాణేలపై ముద్రించడమే గాక, అతని పేరు మీద ఖుత్బాను కూడా చదివేవాడు. అద్భుతమైన పాండిత్యం ఇతని సొంతం. కానీ సమయస్ఫూర్తి లేకపోవడం ఈయనలోని మరో విరుద్ధ లక్షణం. దుర్భిక్షంతో కొట్టుమిట్టాడుతున్న గంగ అంతర్వేది ప్రాంతం లో రైతులపై పన్నులు పెంచడం, ఢిల్లీ నుంచి దౌలతాబాదుకు రాజధా నిని మార్చడం, రాగి నాణేలను ప్రవేశపెట్టడం వంటి చర్యలు మహ మ్మద్ బిన్ తుగ్లక్‌కు ప్రతికూలంగా పరిణమించాయి. ఏ మాత్రం దూరదృష్టి లేకుండా ఖొరసాన్‌పై తలపెట్టిన దండయాత్ర తుగ్లక్ సైన్యాన్ని తీవ్రంగా దెబ్బతీసింది. ఉదాత్తమైన ఆశయాలు ఉన్నప్పటికీ సాధ్యాసాధ్య విచక్షణ లేకపోవడం వల్ల మహమ్మద్ బిన్ తుగ్లక్ పలు విమర్శలకు గురయ్యాడు.

ఫిరోజ్ షా తుగ్లక్ (1351-1388)

ఢిల్లీ సుల్తానత్‌ను పాలించిన చిట్టచివరి గొప్ప చక్రవర్తిగా ప్రశంసలు పొందినవాడు ఫిరోజ్ షా తుగ్లక్. అంతకుముందు పాలకులు విధిం చిన అనేక చిల్లర పన్నులను తొలగించాడు. ఖురాన్‌ను అనుసరించి ఖరాజ్, జఖత్, జిజియా, ఖామ్స్ అనే పన్నులను విధించాడు. పంట లో పదోవంతును పన్నుగా నిర్ధారించాడు. బంజరు భూములను వ్యవసాయ యోగ్యంగా మలిచే క్రమంలో నీటిపారుదల సౌకర్యాలను అభివృద్ధి చేశాడు. జాన్‌పూర్, ఫతేబాద్, హిస్సార్, ఫిరోజ్‌పూర్, ఫిరోజాబాద్ వంటి నగరాలను, 1200 ఉద్యానవనాలను నిర్మించాడు. రాగి, వెండి మిశ్రమాలతో నాణేలను తయారు చేయించిన ఘనత ఈయనది. నాగర్‌కోట్‌లోని జ్వాలాముఖి ఆలయంలో భద్రపరిచిన 300 సంస్కృత గ్రంథాలను పారశిక భాషలోకి అనువదించే కార్యక్ర మాన్ని తన ఆస్థాన పండితులకు అప్పగించాడు. అయితే ఈయన పాలనలో సుల్తానుల ప్రాభవం తగ్గడం మొదలైంది. జాగీర్దారీ విధానాన్ని పునరుద్ధరించడం వల్ల అధికార వికేంద్రీకరణ జరిగి సుల్తా నుల పట్టు తగ్గింది. మరోవంక బెంగాల్ వంటి ప్రాంతాల్లో సుల్తానుల ఆధిపత్యాన్ని ప్రశ్నించే కొత్త శక్తులు పుట్టుకొచ్చాయి. అన్నింటికీ మించి ఫిరోజ్ తర్వాత వచ్చిన రాజులు అత్యంత బలహీనులు. ఢిల్లీ సామ్రా జ్య విచ్ఛిన్నాన్ని ఏ మాత్రం ఆపలేకపోయారు.

తుగ్లక్‌ల తర్వాత సయ్యదుల పాలన 1414 నుంచి 1451 వరకు సాగింది. ఖిజర్‌ఖాన్, ముబారక్ షా, మహమ్మద్ షా, ఆలమ్ షాలు సయ్యద్ పాలకుల్లో ముఖ్యులు. వీరి అనంతరం 1451 నుంచి 1526 వరకు లోడీల పాలన సాగింది. బహ్లోల్ లోడీ, సికిందర్ లోడీల తర్వాత ఇబ్రహీం లోడీ పాలించాడు. ఈయనతోనే ఢిల్లీ సుల్తానుల పాలన అంతమై మొఘలుల పాలన మొదలైంది.

ప్రాక్టీస్ ప్రశ్నలు...

1. 'చరాయ్' అనే పన్ను దేనికి సంబంధించింది?
ఎ) బానిసలు బి) వృత్తి పనివారు
సి) మతపరమైంది డి) పాలిచ్చే పశువులకు

2. ఢిల్లీ సుల్తానుల కాలంలో భూమిని కొలవడానికి ఉపయోగించిన పదం?
ఎ) ఇక్తా బి) జాగీర్
సి) మసాహత్ డి) బతాయ్

3. జమిందారీ, జాగీర్దారీ విధానాన్ని ఎవ రు రద్దు చేశారు?
ఎ) బాల్బన్ బి) అల్లాఉద్దీన్ ఖిల్జీ
సి) ఫిరోజ్ షా తుగ్లక్ డి) ఖిజర్‌ఖాన్

4. 'షెహనా-ఇ-మండి' అంటే ఎవరు?
ఎ) పన్నులను వసూలు చేసే అధికారి
బి) సైనికాధికారి సి) బానిసల నిర్వాహకుడు
డి) ధరలను అదుపు చేసే అధికారి

5. 'ఇక్తా' విధానాన్ని ప్రవే శపెట్టింది ఎవరు?
ఎ) రజియా బి) ఇల్టుట్‌మిష్
సి) బాల్బన్ డి) ఘియాజుద్దీన్ తుగ్లక్

6. అల్లా ఉద్దీన్ ఖిల్జీ ప్రవేశపెట్టిన మార్కెట్ సంస్కరణలను పర్యవేక్షించే ప్రభుత్వ శాఖ?
ఎ) దివాన్ ఇ రిసాలత్ బి) దివాన్ ఇ ఇన్షా
సి) దివాన్ ఇ బరీద్ డి) దివాన్ ఇ రియాసత్

7.అల్లా ఉద్దీన్ ఖిల్జీ రాజధాని ఏది?
ఎ) బెంగాల్ బి) ఆగ్రా
సి) ఢిల్లీ డి) సిరి

8. తుగ్లక్ ప్రారంభించిన వ్యవసాయ శాఖ పేరు?
ఎ) దివాన్ ఇ ముస్తఖ్రజ్ బి) దివాన్ ఇ అర్జ్
సి) దివాన్ ఇ కోహి డి) దివాన్ ఇ బరీద్

9. తారిక్ ఇ హింద్ రాసింది ఎవరు?
ఎ) అలీ అహ్మద్ బి) అల్ బెరూని
సి) హసన్ నిజామి డి) సికిందర్ లోడీ

10. మహ్మద్ తుగ్లక్‌ను సృష్టి వైపరీత్యంగా అభివర్ణించింది ఎవరు?
ఎ) బరానీ బి) అబ్దుల్ ఫజల్
సి) ఖుస్రూ డి) ఫిరోజ్ షా

11. సంపన్నులైన ముస్లింలపై వేసే పన్ను ఏది?
ఎ) ఖరజ్ బి) ఖామ్స్
సి) జకత్ డి) షరబ్

12. ఆగ్రాను నిర్మించిందెవరు?
ఎ) ఖిజర్ ఖాన్ బి) ఫిరోజ్ షా తుగ్లక్

PDF compression, OCR, web optimization using a watermarked evaluation copy of CVISION PDFCompressor

సి) జలాలుద్దీన్ ఖిల్జీ డి) సికిందర్ లోడీ

13. ఢిల్లీ సుల్తానుల అధికార భాష ఏది?

ఎ) హిందీ బి) ఉర్దూ

సి) పర్షియన్ డి) అరబ్బీ

14. 'ఫ్రిన్స్ ఆఫ్ మనీయర్స్' ఎవరు?

ఎ) మహ్మద్‌బిన్ తుగ్లక్ బి) ఇల్టుట్‌మిష్

సి) బాల్బన్ డి) అల్లాఉద్దీన్ ఖిల్జీ

15. వ్యవసాయ పరికరాలను కొనుగోలు చేయడా నికి ఢిల్లీ సుల్తానులు మంజూరు చేసిన రుణాలను ఏమంటారు?

ఎ) తక్కావి బి) షిర్బ్

సి) మౌలా డి) రియాసత్

16. 'కపూర్ హజార్ దినారీ' అనే బిరుదు ఎవరిది?

ఎ) ముబారక్ షా బి) మహ్మద్ షా

సి) అల్లాఉద్దీన్ ఆలం షా డి) మాలిక్ కపూర్

17. ఢిల్లీ సుల్తానుల కాలంలో అత్యంత స్వల్ప విలువలు కలిగిన నాణెం?

ఎ) అదాలి బి) బిక్కా

సి) జితాల్ డి) టంకా

18. ఢిల్లీ సుల్తానుల ఆధీనంలోని సేద్య భూమిని ఏమనేవారు?

ఎ) ఖలీసా బి) నాయబ్

సి) అర్జ్ డి) సదర్

19. జైనమునితో చర్చలు జరిపిన ఢిల్లీ సుల్తాను ఎవరు?

ఎ) బాల్బన్ బి) ఫిరోజ్ షా తుగ్లక్

సి) మహ్మద్ బిన్ తుగ్లక్ డి) సికిందర్ షా

20. ఢిల్లీ సుల్తానులు జారీచేసే పాలన పరమైన శాసనాలను ఏమంటారు?

ఎ) షార్ట్‌లు బి) జవాబిత్‌లు

సి) ముల్క్‌లు డి) జరీబ్‌లు

జవాబులు	1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15	16	17	18	19	20
	D	C	B	D	B	D	D	C	B	A	C	D	C	A	A	D	C	A	C	B

PDF compression, OCR, web optimization using a watermarked evaluation copy of CVISION PDFCompressor

మొఘలుల పాలన

రాజులు పోయారు... రాజ్యాలు పోయాయి కానీ కొందరి జాడలు మాత్రం ఇంకా తాజాగానే ఉన్నాయి. ఆ వరుసలో మొఘలుల గురించి ముందుగా చెప్పుకోవచ్చు. భారతదేశ చరిత్రను మొఘలుల స్థాయిలో మరెవరూ ప్రభావితం చేయలేదంటే అతి శయోక్తి కాదు. ఆద్యంతం మహోద్విగ్నభరితంగా సాగిన మొఘలుల జమానాను రెండు భాగాలుగా చూడవచ్చు.

ఒకటి: రాజకీయ చరిత్ర

రెండు: ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక విశేషాలు

తొలి భాగంలో మొఘలుల రాజకీయ చరిత్రను కులంకషంగా చర్చిద్దాం.

బాబర్ దండయాత్రనాటికి భారతదేశంలో రాజకీయ అనైక్యత, సైనిక పరమైన బలహీనతలు దేశాన్ని ఆవరించి ఉన్నాయి. నిరంకుశ ధోరణులు పెచ్చుమీరడంతో ఢిల్లీ పీఠంపై ఇబ్రహీం లోడీ పాలన అంతిమ దశకు చేరింది. జైనులబ్దీన్ మరణానంతరం కాశ్మీర్ అతలాకుతలమయింది. గుజరాత్ పాలకులకు, మేవార్ రాజపుత్రులకు మధ్య నిప్పు- ఉప్పు పరిస్థితి. దక్కన్ ప్రాంతం రాజకీయంగా చిన్న చిన్న ముక్కలుగా మారింది. దేశాన్ని అలముకున్న అనైక్యత, అస్థిరతలు సుప్రసిద్ధ తైమూర్‌ఖాన్, చంఘీజ్‌ఖాన్ వంశాల వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న బాబర్‌ను భారత్‌పై దండయాత్రకు ప్రేరేపించాయి. సియాల్‌కోట్‌లో దౌలతాఖాన్ లోడీ సైన్యాలను చిత్తుగా ఓడించిన బాబర్ సర్‌హింద్ మీదుగా ఢిల్లీ వైపు మరలాడు. చరిత్రాత్మకమైన పానిపట్ మైదానంలో క్రీ.శ. 1526లో లోడీలను చావుదెబ్బ తీస్తూ బాబర్ విజయభేరి మోగించాడు. ఆ తర్వాత క్రీ.శ.1527లో జరిగిన కాణ్వ యుద్ధంలో అతిశక్తిమంతుడైన మేవార్ రాజు రాణా సంగాను బాబర్ ఓడించాడు. రాజపుత్రులంతా చందేరికి చెందిన మేధినీ రాయ్ నాయకత్వంలో ఒకటి కావడంతో - బాబర్ హఠాత్తుగా ఛందేరి దుర్గంపై దాడిచేసి వారిని ఓడించాడు. ఫలితంగా మధ్య భారతదేశం మొత్తం బాబర్ ఆధీనంలోకి వెళ్లింది. మరోవంక బీహార్ పాలకుడైన మహమ్మద్ లోడీ మొఘలులకు వ్యతిరేకంగా పావులు కదపడంతో-బాబర్ క్రీ.శ. 1529లో గోగ్రా వద్ద జరిగిన యుద్ధంలో లోడీని ఓడించాడు. దీంతో ఉత్తర భారతమంతా మొఘలుల ఆధీనంలోకి వెళ్లింది. నలభై ఏళ్ల వయసులో బాబర్ క్రీ.శ. 1530లో ఆగ్రాలో కన్నుమూశాడు. ఆయన మృతదేహానికి కాబూల్‌లో అంతిమ సంస్కారాలు నిర్వహించారు.

బాబర్ తదనంతరం ఆయన పెద్ద కుమారుడు హుమయున్ రాజ్యాధికారాన్ని చేపట్టాడు. సోదరులైన కమ్రాన్, అస్కారీ, హిందాల్‌లకు కొన్ని ప్రాంతాలను పంచాడు. ఈయన హయాంలో షేర్‌ఖాన్ సుర్ నేతృత్వంలో అఫ్గాన్‌లు తిరిగి విజృంభించారు. హుమయున్, గుజరాత్‌పై దండెత్తిన సమయంలో షేర్షా బెంగాల్‌ను ముట్టడించాడు. ఫలితంగా 1539లో హుమయున్, షేర్షాల మధ్య చౌసా వద్ద యుద్ధం జరిగింది. ఆ పోరులో షేర్షా తిరుగులేని విజయం సాధించాడు. సోదరుల నుంచి సహకారం అందకపోవడంతో క్రీ.శ. 1540లో బిల్‌గ్రామ్ సమరంలో హుమయున్ షేర్షా చేతిలో చిత్తుగా ఓడిపోయి పదిహేనేళ్ల పాటు ప్రవాసం వెళ్లడంతో షేర్షా సుర్ పాలన మొదలైంది. షేర్షా అసలు పేరు ఫరీద్. యుద్ధ పరాక్రమాలకన్నా పాలనపరమైన సంస్కరణలకే షేర్షా హయాం ప్రసిద్ధ ంది. మాల్వా నుంచి మార్వార్ వరకు ఉన్న రాజపుత్రుల దుర్గాలన్నింటినీ దండయాత్రల్లో షేర్షా గెలుచుకోగలిగాడు. కానీ కలింజర్ కోటను ముట్టడించే సమయంలో జరిగిన అగ్ని ప్రమాదంలో షేర్షా మరణించాడు. షేర్షా అనంతరం ఆయన కుమారుడు జలాల్ ఖాన్ ఇస్లామ్ షా పేరిట పాలించాడు. క్రీ.శ. 1552లో ఈయన మరణం తర్వాత మరో ముగ్గురు పాలించారు. కానీ ఈ కాలంలో హేము అనే బ్రాహ్మణ మంత్రి చేతిలోనే కీలక అధికారాలు ఉండేవి. బలహీనపడిన సుర్ వంశీకులను క్రీ.శ. 1555లో హుమయున్ ఓడించి మొఘల్ రాజ్యాధికారానికి పునఃప్రతిష్ట చేశాడు. క్రీ.శ. 1556లో గ్రంథాలయం మెట్లమీద నుంచి దిగుతూ హుమయున్ మరణించడంతో ఆయన కుమారుడు మొఘల్ చరిత్రలోనే మహోన్నత చక్రవర్తిగా గుర్తింపు తెచ్చుకున్న అక్బర్ సింహాసనాన్ని అధిష్టించాడు.

పద్దెనిమిదేళ్లు వచ్చేవరకూ అంటే క్రీ.శ. 1560 వరకు బైరాంఖాన్ వెన్నుదన్నులతోనే అక్బర్ పాలన సాగింది. క్రీ.శ.1561లో బాజ్ బహదూర్‌ను ఓడించి మాల్వాను, క్రీ.శ. 1564లో రాణిదుర్గావతి, మైనారిటీ తీరని ఆమె కుమారుడు బీర్ నారాయణలను పరాజితులను చేసి గర్కతంగ గోండ్వానాలను, క్రీ.శ. 1574-76ల్లో బీహార్, బెంగాల్‌లను; క్రీ.శ. 1581లో కాబూల్‌ను, క్రీ.శ. 1586లో బలూచిస్థాన్‌ను, క్రీ.శ. 1591లో సింధ్‌ను, క్రీ.శ. 1592లో ఒరిస్సాను, క్రీ.శ. 1593లో ఖాందేష్‌ను, క్రీ.శ. 1595లో కాందహార్‌ను, చాంద్‌బీబీని ఓడించి అహ్మద్‌నగర్‌లో కొంత ప్రాంతాన్నీ అక్బర్ కైవసం చేసుకొని మొఘల్ సామ్రాజ్యాన్ని విస్తరించాడు. క్రీ.శ. 1556లో జరిగిన పానిపట్ యుద్ధం, క్రీ.శ. 1576లో రాణా ప్రతాపసింహుడిని ఓడించిన హల్దీఘాట్ యుద్ధం అక్బర్ సాధించిన విజయాల్లో పేరెన్నికగన్నవి. తీవ్ర అనారోగ్యంతో 1605లో అక్బర్ మరణించిన తర్వాత అతని కుమారుడు సలీమ్-జహాంగర్ (ప్రపంచ విజేత) పేరిట అధికారాన్ని చేపట్టాడు. జహంగీర్ పాలనపై భార్య నూర్జహాన్, ఆమె తండ్రి, సోదరుల ప్రభావం అధికంగా ఉండేది. సైనిక శక్తిని, దౌత్యనీతిని సమానంగా ఉపయోగించి జహంగీర్ పాలన సాగించాడు. మేవార్

PDF compression, OCR, web optimization using a watermarked evaluation copy of CVISION PDFCompressor

రాజు అమర్‌సింగ్‌తో క్రీ.శ. 1615 సంధి కుదుర్చుకున్నాడు. కానీ అహ్మద్‌నగర్‌కు చెందిన మాలిక్ అంబర్ తిరుగుబాట్లు మాత్రం జహంగీర్‌కు కంటిమీద కునుకు లేకుండా చేశాయి.

క్రీ.శ. 1606లో జహంగీర్ కుమారుడు ఖుస్రూ తండ్రి మీద తిరుగుబాటు చేసి ఓడిపోవడంతో కటకటాల వెనక్కి వెళ్లాడు. నూర్జహాన్ నేతృత్వంలోని ఝుంటా చేసిన రాజకీయాల మధ్య జీవిత పర్యంతం నలిగిపోయిన జహంగీర్ క్రీ.శ. 1627లో కాశ్మీర్‌లోని బింబర్ వద్ద మరణించాడు. అనంతరం సింహాసనం కోసం జరిగిన పోరులో జహంగీర్ మూడో కుమారుడు కుర్రం విజేతగా నిలిచి, షాజహాన్ పేరిట రాజ్యాధికారం చేపట్టాడు. ఈయన భార్య పేరు అర్జ్‌మంద్‌బాను బేగం (ముంతాజ్ మహల్). అధికారం చేపట్టిన వెంటనే జుజార్ సింగ్ నేతృత్వంలో జరిగిన బుందేలుల తిరుగు బాటును షాజహాన్ ఎదుర్కోవాల్సి వచ్చింది. 1632లో షాజహాన్ పోర్చుగీసువారిని ఓడించాడు. క్రీ.శ. 1636లో అహ్మద్‌నగర్‌ను స్వాధీ నం చేసుకున్నాడు. క్రీ.శ. 1652లో కుమారుడైన ఔరంగజేబును దక్కన్ వైస్రాయ్‌గా నియమించాడు. క్రీ.శ. 1657లో షాజహాన్ అనారో గ్యం పాలవడంతో ఆయన నలుగురు కుమారుల మధ్య వారసత్వ పోరు మొదలైంది. దారాషికో, షుజా, ఔరంగజేబు, మురాద్‌బక్స్‌ల మధ్య సాగిన పోరులో ఔరంగజేబు విజయం సాధించి క్రీ.శ. 1658లో రాజ్యాధికారం చేపట్టాడు. మొదటి పదేళ్ల పాలన కాలంలో ఔరంగ జేబు సైనికపరంగా, రాజకీయంగా గొప్ప విజయాలనే చవిచూశాడు. తర్వాత కాలంలో జాట్‌లు, సత్నామీలు, సిక్కులు ఔరంగజేబుకు వ్యతిరేకంగా తిరుగుబాట్లు చేశారు. అహోంలను అణచడానికి క్రీ.శ.1662లో ఔరంగజేబు సేనాని మిర్ జుమ్లా బయలుదేరి వెళ్లాడు. ప్రయత్నంలో కొంతవరకు సఫలమైనా క్రీ.శ. 1663లో మిర్ జుమ్లా మరణంతో అహోంలు తిరిగి స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్నారు. దక్కన్‌పై ఆధిపత్యాన్ని సాధించడానికి సంబంధించి ఔరంగజేబు నాలుగు దశల్లో ప్రయత్నాలు సాగించాడు. దక్కన్‌పై ఆధిపత్యం కోసం క్రీ.శ. 1681లో దండయాత్ర చేసిన ఔరంగజేబు వ్యూహాత్మక తప్పి దాలు చేస్తూ.. సంక్లిష్ట పరిస్థితుల్లో చిక్కుకుపోయాడు. క్రీ.శ.1707లో ఔరంగజేబు మరణం, ఆ తర్వాత వచ్చిన బలహీనమైన వారసుల పాలనల వల్ల మొఘల్ సామ్రాజ్యం పతనమైంది.

ప్రాక్టీస్ ప్రశ్నలు...

1.బాబర్ అనే టర్కీ పదానికి అర్థం?

ఎ) సింహం　　బి) పులి
సి) మదపుటేనుగు　　డి) గద్ద

2.భారత్‌పై దండయాత్రకు రమ్మని బాబర్‌ను ఎవరు ఆహ్వానించారు?

ఎ) రాణా సంగా　　బి) రాణా ప్రతాప్
సి) దౌలత్‌ఖాన్ లోడీ　　డి) మేదినీరాయ్

3.హుమయున్‌కు ఆశ్రయం అందించిన పర్షియన్ చక్రవర్తి ఎవరు?

ఎ) సుల్తాన్ షా　　బి) షహర్‌యార్ షా
సి) షా తమస్ప్　　డి) ఇక్బాల్ మండ్

4.'దిన్‌పన'అనే నగరాన్ని నిర్మించిన రాజు ఎవరు?

ఎ) బాబర్　　బి) హుమయున్
సి) షేర్షా　　డి) అక్బర్

5.అక్బర్ ముందు స్వచ్ఛందంగా లొంగిపోయిన తొలి రాజపుత్రులు?

ఎ) హాదాస్　　బి) సిసోదియాలు
సి) రాథోడ్‌లు　　డి) కచ్ఛవాహులు

6.గుజరాత్ దిగ్విజయ యాత్రలకు చిహ్నంగా అక్బర్ నిర్మించిన ముఖ ద్వారం?

ఎ) ఫతేపూర్ సిక్రీ　　బి) అలయ్ దర్వాజా
సి) కాబూలీ బాగ్　　డి) బులందర్ దర్వాజా

7.ఎవరి ప్రోద్బలంతో బైరాంఖాన్ అక్బర్‌పై తిరుగుబాటు చేశాడు?

ఎ) మాన్‌సింగ్　　బి) హేమూ
సి) రాణా ప్రతాప్　　డి) పీర్ మహ్మద్

8.అక్బర్ సార్వభౌమాధికారాన్ని అంగీకరించని ఒకేఒక రాజపుత్ర రాజ్యం?

ఎ) మేవార్　　బి) బికనీర్
సి) మార్వార్　　డి) శాకంబరి

9. ఏ మొఘలు పాలకుడి హయాంలో దేశంలోకి తొలిసారిగా పొగాకు ప్రవేశించింది?

ఎ) ఔరంగజేబు　　బి) జహంగీర్
సి) అక్బర్　　డి) షాజహాన్

10. గురు అర్జున్‌దేవ్‌కు మరణశిక్ష విధించిన మొఘలు పాలకుడు?

ఎ) అక్బర్　　బి) జహంగీర్
సి) షాజహాన్　　డి) ఔరంగజేబు

11. చిత్రకళానైపుణ్యం పుష్కలంగా ఉన్న మొఘలు చక్రవర్తి?

ఎ) బాబర్　　బి) హుమయున్
సి) జహంగీర్　　డి) షాజహాన్

12.పాలన వ్యవహారాల్లో నూర్జహాన్ జోక్యానికి వ్యతిరేకంగా తిరుగు బాటు చేసిన మొఘలు ముస్సబ్‌దారు?

ఎ) మాన్‌సింగ్　　బి) ఇతిమద్దౌలా
సి) అసఫ్‌ఖాన్　　డి) మహబత్‌ఖాన్

జవాబులు	1	2	3	4	5	6	7	8	9	10	11	12
	B	C	C	B	D	D	D	A	B	C	C	D

PDF compression, OCR, web optimization using a watermarked evaluation copy of CVISION PDFCompressor

మొఘలుల పాలనా సంస్కరణలు

ఎవరి గురించయినా తెలుసుకోవాలంటే అధికారం అప్పగించి చూడు వారి అసలు రంగు బయటపడుతుంది అంటారు. మధ్య ఆసియా లోని ఫర్గాణా, సమర్‌ఖండ్ వంటి సాదాసీదా ప్రాంతాలకు నాయ కత్వం వహించిన బాబర్ అతని వారసులు – అమేయ సిరిసంపదలు, ప్రకృతి వనరులతో నిండిన విశాల భారతదేశానికి చక్రవర్తులై ఉదా త్తంగా పాలించారు. ఒక్క ఔరంగజేబు కాలాన్ని మినహాయిస్తే మొఘ లుల హయాంలో పాలన సర్వజనామోదంగానే సాగిందని చెప్ప వచ్చు. మొఘలుల్లో మొదటివాడైన బాబర్ పాలనలో కొన్ని మౌలిక మైన మార్పులను ప్రవేశపెట్టాడు. పాద్‌షా (చక్రవర్తి) పేరిట పాలన సాగింది. నామమాత్రంగా కూడా మొఘలులు ఖలీఫా ఆధిపత్యాన్ని ఆమోదించలేదు. ఇస్లామిక్ చట్టాలకు సంబంధించి తలెత్తే వివాదా లను సైతం పాద్‌షాయే పరిష్కరించేవాడు. చక్రవర్తి భగవంతుడి ప్రతి నిధి అన్న భావన అక్బర్ కాలం నుంచి ప్రారంభమైంది. ఈ కారణం తోనే జరోఖాదర్శన్, తులాదన్ వంటి సంప్రదాయాలకు అక్బర్ తెరలే పాడు. అక్బర్ హయాంలో వకీల్, దివాన్ లేదా వజీర్, మిర్ బక్షి, సదర్ ఉస్ సదర్ అనే నలుగురు మంత్రులుండేవారు. తర్వాత కాలం లో ఖాన్-ఇ-సమన్, ముఖ్య ఖాజీ, ముహ్తసిబ్‌లకు కూడా మంత్రుల హోదా ఇచ్చారు. కొన్నాళ్లకు వకీల్-దివాన్ లేదా వజీర్ పదవులన్నిం టినీ కలిపి వకీల్ ఇ ముత్‌లక్ అన్న ఒకేఒక హోదాగా మార్చారు. చక్రవర్తి తర్వాత స్థానమితనిది. రాజ్య ఆదాయ, వ్యయాలు, ఇతర శాఖలపై అజమాయిషీ ఈయన విధులు. మిర్‌బక్షి చేతిలో సైన్యం, సదర్ ఉస్ సదర్ నేతృత్వంలో మత, విద్య, ధర్మ సాంస్కృతిక అంశా లుండేవి. రాజ్యంలో న్యాయవిభాగం ముఖ్య ఖాజీ చేతిలో ఉండేది. ప్రజల నైతిక ప్రవర్తన, ఇస్లామిక్ నియమాల సక్రమ అమలు వంటివి ముహ్తసిబ్ విధులు. రాజ ప్రాసాదం, రాజు అతని కుటుంబీకుల అవసరాలను నెరవేర్చేందుకు ఖాన్ ఇ సమన్; గూఢచార విభాగానికి దరోగ ఇ డాక్ చౌకి నేతృత్వం వహించేవాడు.

రాజ్యాన్ని సుబాలుగా విభజించారు. అక్బర్ హయాంలో 15, షాజ హాన్ హయాంలో 19, ఔరంగజేబు పాలనలో 21 సుబాలు ఉన్నాయి. సుబాకు అధిపతిగా సుబేదార్ లేదా సిపాసలార్ ఉండేవాడు. సుబా లను తిరిగి సర్కార్లుగా, పరగణాలుగా విభజించారు. పాలనలో చివరి యూనిట్ గ్రామం. సర్కార్‌కు అధిపతిగా ఫౌజ్‌దార్ ఉండేవాడు. సర్కార్‌లో సర్వం సహా సైనికాధిపతి ఈయన. ఆర్థిక కార్యకలాపాలను పర్యవేక్షించే అమల్ గుజార్ సర్కార్‌లో మరో ముఖ్య అధికారి. అదే విధంగా పరగణాలు షిక్దార్, అమిల్ అనే అధికారుల నేతృత్వంలో ఉండేవి. పట్వారీ, చౌకిదార్‌ల నేతృత్వంలో గ్రామపాలన సాగేది. చక్రవర్తి తరపున వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తూ, సైనిక నిర్వ హణ కోసం మున్సబ్‌దార్లు ఉండేవారు. జీతాలకు బదులుగా వీరికి జాగీర్‌లను కేటాయించేవారు. ఆ భూముల నుంచి వచ్చే రెవెన్యూలో కొంతభాగాన్ని మున్సబ్‌దార్లు జీతాలకు బదులుగా తీసుకునేవారు. అయితే కొందరు మున్సబ్‌దారులకు మాత్రం రాజాస్థానం నేరుగా జీతాలను చెల్లించేది. జాగీర్దార్లందరూ మున్సబ్‌దారులే గానీ మున్సబ్ దారులంతా జాగీర్దారులు కారు. రాజప్రాసాద నిర్వహణ ఖర్చులు, చక్రవర్తి వ్యక్తిగత వ్యయాల కోసం ఖలీసా భూములను ప్రత్యేకించారు. మున్సబ్‌దారీ వ్యవస్థను తీర్చిదిద్దడానికి కొన్ని పద్ధతులను అనుసరిం చారు. అశ్వదళం మారిపోకుండా, విధులకు క్రమంతప్పకుండా సైని కులు హాజరయ్యేలా చూసేందుకు- దాగ్ (గుర్రాలపై ముద్ర), చెహ్రా (సైనికులకు క్రమసంఖ్య) విధానాలను ప్రవేశపెట్టారు. మున్సబ్‌దా రుల జీతం, హోదాలను ప్రతిఫలించే 'జాత్'; అశ్విక దళాల సంఖ్య నిర్వహణ వ్యయాన్ని సూచించే 'సవార్' హోదాలను అక్బర్ ప్రవేశపె ట్టారు. రెవెన్యూ పాలన మరింత కచ్చితంగా జరిగింది. భూ శిస్తు వసూలుకు భిన్న రకాలైన పద్ధతులను అనుసరించారు. బతాయ్ లేదా గల్లా బక్ష్, కాన్‌కూట్, నసఖ్ అనే మూడు పద్ధతుల్లో శిస్తు నిర్ణయం జరిగేది. ప్రభుత్వానికి రైతుల నుంచి దఖలు పడుతున్న శిస్తు లెక్కలను పూర్తిగా సమీక్షించి, సంస్కరణలు తీసుకురావడం కోసం రాజా తోడర్ మల్ జబ్త్ లేదా బందోబస్త్ విధానాన్ని ప్రవేశపెట్టాడు. ఈ పద్ధతి కింద భూమిని నాలుగు రకాలుగా వర్గీకరించారు. ఏటా సాగవుతున్న భూమిని 'పోలజ్'గా, ఒకటి రెండేళ్లుగా సాగులో లేని భూమిని 'పరౌటీ'గా, మూడు నాలుగేళ్లుగా సాగుకాని భూమిని 'చచర్'గా, అయిదేళ్ల అంతకంటే ఎక్కువ కాలం నుంచీ బీడుగా పడిఉన్న భూము లను 'బంజర్'గా వర్గీకరించారు. భూమిని కొలిచేందుకు రాజా తోడర్ మల్ 'ఇలాహి గజ్' అనే శాస్త్రీయ పద్ధతిని ప్రవేశపెట్టాడు. రైతులను కూడా మూడు రకాలుగా వర్గీకరించారు. సొంత ఊర్లో పొలాలు, పరిక రాలు ఉన్న రైతులను కుద్‌కస్తాలని, బయటి నుంచి వచ్చి కౌలుకు తీసుకొని భూములను సాగుచేసేవారిని పాహీలని, సొంత ఊళ్లోనే ఉంటూ ఎలాంటి భూములూ, పరికరాలూ లేని వారిని ముజరియమ్ లనీ వర్గీకరించారు.

మొఘలుల సాంస్కృతిక వైభవం గణనీయమైంది. అక్బర్ కాలం లో ఫతేపూర్ సిక్రీ అనే నూతన రాజధాని నగరాన్ని నిర్మించారు. అక్బర్ నేతృత్వంలోనే జోధ్‌భాయ్ మహల్, మిరియం మహల్, సుల్తానా మహల్, బీర్‌బల్ మహల్ వంటి సుప్రసిద్ధమైన నిర్మాణాలు జరిగాయి. జహంగీర్ కాలంలో చలువరాళ్లతో అత్యద్భుత నిర్మాణ కౌశలంతో ఇతిమదుద్దౌలా సమాధిని నిర్మించారు. షాజహాన్ కాలంలో రాజధాని నగరం ఆగ్రా నుంచి ఢిల్లీకి మారింది. ఢిల్లీలోని దివాన్-ఇ-ఆమ్, జామా మసీదు, మోతీ మసీదు షాజహాన్ నిర్మించినవే.

PDF compression, OCR, web optimization using a watermarked evaluation copy of CVISION PDFCompressor

ప్రపంచ అద్భుత నిర్మాణాల్లో ఒకటిగా పేర్కొనదగిన తాజ్‌మహల్ సైతం షాజహాన్ కాలంలోనిదే. తాజ్‌మహల్ నిర్మాణాన్ని ఉస్తాద్ ఈసా అనే నిపుణుడు పర్యవేక్షించాడు. తాజ్‌మహల్‌కు స్ఫూర్తినిచ్చిన రెండు నిర్మాణాలు ఢిల్లీలో ఉన్నాయి. అవి ఢిల్లీలోని హుమయున్ సమాధి, ఇతిమదుద్దౌలా సమాధి.

ప్రాక్టీస్ ప్రశ్నలు

1. ప్రపంచ ప్రఖ్యాతి చెందిన నెమలి సింహాసనం ఏ మొఘలు భవనంలో ఉండేది?
ఎ) ఫతేపూర్ సిక్రీలోని దివాన్ ఇ ఖాస్
బి) ఆగ్రాకోట
సి) ఢిల్లీ ఎర్రకోటలోని రంగ్‌మహల్
డి) ఢిల్లీ ఎర్రకోటలోని దివాన్ ఇ ఆమ్

2. ఏ రకమైన శిస్తు వసూలు చేయని భూములను ఏమంటారు?
ఎ) ఖలీసా బి) జాగిర్
సి) సయూర్‌గల్ డి) రైయతి

3. అక్బర్‌కు ఏ సంగీత పరికరంపై నైపుణ్యం ఉంది?
ఎ) వీణ బి) సితార్
సి) పఖ్వాజ్ డి) నక్కారా

4. జీతంగా జాగీర్లను కాకుండా ధనాన్ని పొందే మున్సబ్‌దార్లను ఏమంటారు?
ఎ) నఖ్దీస్ బి) జాగీర్దార్లు
సి) అమిర్లు డి) మిర్జాలు

5. బదలాయించడానికి అవకాశం లేని జాగీర్ ఏది?
ఎ) కిద్మతి జాగీర్ బి) మిల్కియత్ జాగీర్
సి) తన్ జాగీర్ డి) వతన్ జాగీర్

6. సాగుచేయని భూములను సాగులోకి తేవడాన్ని ప్రోత్సహించడానికి రైతులకు ఇచ్చే రుణం?
ఎ) కీన్‌కుట్ బి) దు అస్పా
సి) జలలి డి) తక్కావి

7. ఔరంగజేబు నిర్మించిన బాద్‌షా మసీదు ఎక్కడ ఉంది?
ఎ) పానిపట్ బి) ఢిల్లీ
సి) జైపూర్ డి) లాహోర్

8. హుమయున్ నామా రాసిందెవరు?
ఎ) మహమ్మద్ అలీ బి) దారాషుకో
సి) గుల్ బదన్ బేగ్ డి) సూరదాస్

9. మొఘలుల కాలంలో ప్రామాణికమైన బంగారు నాణెం?
ఎ) టంకా బి) ముహర్
సి) జిటాల్ డి) డం

10. అక్బర్ నామా రాసిందెవరు?
ఎ) నిమర్ ఖాన్ అలి బి) ఈశ్వర్‌దాస్
సి) దారా షుకొ డి) అబుల్ ఫజల్

11. ఔరంగజేబు రచనలను ఏమంటారు?
ఎ) అలంగీర్ నామా బి) ముంతకబ్ ఉల్ లుబాబ్
సి) రఖత్ ఇ అలంగిరీ డి) నుక్లాకిల్ కుషా

12. జహంగీర్ పాలన చరిత్రను గుదిగుచ్చుతూ ఇక్బాల్ నామాను రాసిందెవరు?
ఎ) ముహమ్మద్ వారిస్ బి) మహమ్మద్ ఖాన్
సి) బీమ్ సేన్ డి) బదౌని

జవాబులు	1	2	3	4	5	6	7	8	9	10	11	12
	D	C	D	A	D	D	D	C	B	D	C	B

PDF compression, OCR, web optimization using a watermarked evaluation copy of CVISION PDFCompressor

ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం-1857

భారతదేశాన్ని బ్రిటిష్ కబంధ హస్తాలు నుంచి విముక్తం చేయడం కోసం జరిగిన తొలి సంగ్రామంగా 1857 తిరుగుబాటు విశిష్టతను సంతరించుకుంది. నిరంకుశత్వం, దోపిడి అణువణువునా నిండిన వలస పాలకులకు బెదురు పుట్టించి వారి నిష్క్రమణకు నాంది పలికిన ఈ తిరుగుబాటుకు కారణాలనేకం. 1848 నుంచి 1856 వరకు గవర్నర్ జనరల్‌గా పని చేసిన డల్హౌసి అమలు చేసిన రాజ్య సంక్రమణ విధానం తిరుగుబాటుకు ప్రధాన ప్రేరకంగా మారింది. దత్తత ద్వారా రాజ్యాధికారాన్ని అందుకునే అర్హతను తిరస్కరిస్తూ డల్హౌసి 1848లో సతారా, 1849లో జైపూర్-సంబల్‌పూర్, 1850లో భగత్, 1852లో ఉదయ్‌పూర్, 1853లో జాన్సీ, 1854లో నాగపూర్ సంస్థానాలను ఆక్రమించాడు. పాలన అసమర్థతను కారణంగా చూపి అయోధ్య నవాబును తొలగించడంతో పాటు, మొఘల్ చక్రవర్తి రెండో బహదూర్ షాను కూడా తొలగించాడు. ఈ పరిణామాలు భారతీయ పాలకుల్లో బ్రిటిషర్లపై వ్యతిరేకతను పెంచాయి.

వీటికి తోడు పెరుగుతున్న పన్నుల భారం, ఉపాధి అవకాశాలు తగ్గిపోవడం, పెచ్చుమీరిన అసమానతలు, నేతన్నల బతుకులు దుర్భరంగా మారిపోవడం వంటి కారణాలన్నీ ఆనాటి సమాజంలో ఆంగ్లేయుల పాలనపై అసంతృప్తిని రాజిల్లచేశాయి. మరోవంక క్రైస్తవ మతాన్ని వాయువేగంతో దేశంలో వ్యాప్తిచేయడం కోసం ఆంగ్లేయులు చేసిన ప్రయత్నాలు భారతీయుల్లో తీవ్ర ఆందోళనను రేకెత్తించాయి. 1833 చార్టర్ యాక్ట్ మిషనరీ స్కూళ్లు విస్తరించడం, క్రైస్తవాన్ని స్వీకరించిన వారికి కూడా ఆస్తిలో హక్కు ఉంటుందని 1850లో ప్రవేశపెట్టిన చట్టం భారతీయ మేధావి వర్గంలో పునరాలోచనకు కారణమైంది. మరోవంక రెండు లక్షలకు పైచిలుకు ఉన్న భారతీయ సేనానుల పట్ల ఆంగ్లేయులు అనుసరిస్తున్న అణచివేత ధోరణి తిరుగుబాటుకు ఆజ్యం పోయడానికి ముఖ్య కారణమైంది. అతి తక్కువ జీతాలు, వర్ణ వివక్ష, అవమానాల వంటివన్నీ దేశీయ సైనికుల్లో ఆగ్రహానికి కారణమయ్యాయి. సైనికులందరూ జుత్తును చిన్నగా కత్తిరించుకోవాలంటూ 1856లో కానింగ్ ప్రవేశపెట్టిన నిబంధన సనాతన సంప్రదాయాలను అనుసరించే సిపాయిల్లో ఆవేశాన్ని రగిల్చింది. ఆవు కొవ్వు, పంది కొవ్వు పూసిన తూటాను ఉపయోగించాల్సిందేనంటూ 1856లో తీసుకున్న నిర్ణయం హిందూ, ముస్లింల మనోభావాలను తీవ్రంగా గాయపరచింది.

వీరోచిత పోరు...

1857 మార్చి 29న 34వ బెటాలియన్‌కు చెందిన మంగళ్ పాండే బ్రిటిష్ అధికారిపై తిరగబడి, కాల్పులు జరిపాడు. ఆ పరిణామం తర్వాత ఏప్రిల్ 8న అతడిని బహిరంగంగా ఉరితీశారు. అనంతరం 1857 మే 10న అనేకమంది సిపాయిలు తిరుగుబాటు చేసి ఖైదులో ఉన్న తమ సహచరులను విడిపించుకొని ఢిల్లీ బాట పట్టారు. జనరల్ బఖ్త్‌ఖాన్ ఆధ్వర్యంలో ఢిల్లీ చేరిన భారతీయ సేనానులు మే 11న మొఘల్ పాలకుడైన రెండో బహదూర్ షాను చక్రవర్తిగా ప్రకటించారు. వెనువెంటనే తిరుగుబాటు దేశం నలుమూలలకు పాకింది. ఢిల్లీని పునరాక్రమించుకుంటే మినహా తమకు అస్తిత్వం లేదని భావించిన బ్రిటిష్ పాలకులు నైవెలిన్, చాంబర్లీన్‌ల సారథ్యంలో సేనానులను పంపారు. సెప్టెంబర్ 20న రెండో బహదూర్ షాను, అతని భార్యను బంధించి వారిని రంగూన్‌కు తరలించారు. అత్యంత కీలకమైన ఘట్టంగా కాన్పూర్ తిరుగుబాటు చరిత్రలో నిలిచిపోయింది. తాంతియాతోపె, నానాసాహెబ్‌ల నేతృత్వంలో అత్యంత వీరోచితంగా జరిగిన పోరాటాన్ని కాలిన్ కాంప్‌బెల్, అతని సహచరుడు హావలాక్‌లు ఎట్టకేలకు అణచివేశారు. అయోధ్య నవాబు వజీద్ అలీషాల తొలగింపును నిరసిస్తూ జరిగిన తిరుగుబాటుకు ఆయన భార్య బేగం బజరత్, మౌల్వి అహ్మదుల్లాలు నాయకత్వం వహించారు. జనరల్ ఫ్రాంక్, కాంప్‌బెల్, బహదూర్ జంగ్ గూర్ఖా సైన్యం కలిసికట్టుగా నిర్వహించిన దాడిలో అయోధ్య బ్రిటిష్ ఏలుబడిలోకి వెళ్లిపోయింది. జాన్సీకి నేతృత్వం వహిస్తున్న లక్ష్మీబాయి ఉదంతం 1857 తిరుగుబాటులో ఓ స్ఫూర్తిదాయక ఘట్టం. తాంతియాతోపె సహకారంతో లక్ష్మీబాయి జరిపిన పోరాటాన్ని హ్యూగ్‌రోస్ ఆధ్వర్యంలోని బ్రిటిష్ సేనలు ఎదుర్కొన్నాయి. హోరాహోరి పోరులో 1858 జూన్ 18న జరిగిన పోరాటంలో లక్ష్మీబాయి బ్రిటిష్ సైన్యం చేతిలో మృతిచెందింది. 1859 ఏప్రిల్ 19న తాంతియాతోపెను ఉరితీశారు.

కారణాలు..

తిరుగుబాటు జాతీయ రూపాన్ని సంతరించుకోకపోవడం, సంఘటితంగా జరగకపోవడం, భారతీయ రాజులు-జమిందారులు, బ్రిటి ్లకు సహకరించడం వంటి కారణాల వల్ల 1857 తిరుగుబాటు విఫలమైంది. కానీ తిరుగుబాటు కొత్త శకానికి నాంది పలికిందని చెప్పవచ్చు. కంపెనీ పాలన రద్దయి దాని స్థానంలో బ్రిటిష్ ప్రభుత్వ ప్రత్యక్ష పాలన ప్రారంభమయింది. గవర్నర్ జనరల్ స్థానంలో వైశ్రాయి వచ్చారు. బ్రిటన్‌లో ప్రభుత్వ కేబినెట్‌లోని మంత్రిని భారత ప్రభుత్వ రాజ్య కార్యదర్శిగా నియమించారు. 1861 ఇండియన్ కౌన్సిల్ చట్టంతో న్యాయ చట్టం, పోలీస్ చట్టం అమల్లోకి వచ్చాయి. సైనిక వ్యవస్థలోనూ గణనీయమైన మార్పులు వచ్చాయి. ఫిరంగి

PDF compression, OCR, web optimization using a watermarked evaluation copy of CVISION PDFCompressor

దళం పూర్తిగా బ్రిటిష్ అజమాయిషీలోకి వెళ్లింది.

ప్రాక్టీస్ ప్రశ్నలు...

1.ఢిల్లీలో తిరుగుబాటుదారుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు బ్రిటీష్ వర్గాలకు చేరవేసి 1857 ఉద్యమాన్ని నీరుగార్చిన మొఘల్ చక్రవర్తి భార్య ఎవరు?

ఎ) హజ్రత్ మహల్ బి) జిన్నత్ మహల్
సి) ముంతాజ్ మహల్ డి) ఫాతిమ బేగం

2.తిరుగుబాటు చెలరేగిన ప్రాంతాలను వరుసక్రమంలో గుర్తించండి?

1) మధుర 2) జాన్సీ
3) బరేలీ 4) కాన్పూర్

కింది వాటి నుంచి సమాధానాన్ని గుర్తించండి

ఎ) 1,3,4,2 బి) 2,4,1,3
సి) 3,2,1,4 డి) 4,2,3,1

3.తిరుగుబాటు కాలంలో భారత గవర్నర్ జనరల్ ఎవరు?

ఎ) డల్హౌసి బి) వెల్లస్లీ
సి) కానింగ్ డి) జాన్ నికల్సన్

4.కిట్టూర్ తిరుగుబాటుకు నేతృత్వం వహించింది ఎవరు?

ఎ) ధర్ రావ్ పవార్ బి) మధుకర్ షా
సి) చిట్టూర్ సింగ్ డి) చెన్నమ్మ

5.1857 తిరుగుబాటుకు కేంద్రస్థానం కాని ప్రాంతమేది?

ఎ) ఢిల్లీ బి) లక్నో
సి) ఆగ్రా డి) గ్వాలియర్

6.1857 తిరుగుబాటులో చిట్టచివర లొంగిపోయిన నాయకుడెవరు?

ఎ) రాణీ లక్ష్మీబాయి బి) బేగం హజ్రత్ మహల్
సి) తాంతియాతోపె డి) అజీముల్లా

7.బహదూర్ షా నేతృత్వంలోని ఢిల్లీలో సేనానులకు నాయకత్వం నెరపింది ఎవరు?

ఎ) బఖ్త్‌ఖాన్ బి) అజీముల్లా
సి) ఖాన్ బహదూర్ ఖాన్ డి) కన్వర్ సింగ్

8.1857 తిరుగుబాటును భారత తొలి స్వాతంత్ర్య సంగ్రామంగా గుర్తించడానికి నిరాకరించిందెవరు?

ఎ) అశోక్ మెహతా బి) వీర్ సావర్కర్
సి) ఎస్.ఎం. సేన్ డి) ఆర్.సి. మజుందార్

9.తిరుగుబాటుకు మద్దతు తెలపని వర్గాలేవి?

ఎ) వడ్డీ వ్యాపారులు బి) రైతులు
సి) మధ్య తరగతి విద్యావంతులు
డి) సంస్థానాధీశులు

10. సిక్కు మతంలో సంస్కరణలు, సిక్కుల సార్వభౌమత్వాన్ని నెలకొల్పడమే లక్ష్యంగా 'కుకా' ఉద్యమాన్ని ప్రారంభించింది ఎవరు?

ఎ) టిప్పు బి) భగత్ జవహర్‌మల్
సి) కరమ్‌సింగ్ డి) రాయ్ సింగ్

11. నీలిమందు కార్మికుల పక్షాన నిలిచి 1858-60 ఉద్యమాన్ని నిర్వహించింది ఎవరు?

ఎ) దీనబంధుమిత్ర బి) హరీశ్ చంద్ర ముఖర్జీ
సి) సిసిర్ కుమార్ ఘోష్
డి) బిష్ణు చరణ్ బిశ్వాస్, దిగంబర్ బిశ్వాస్

12. బుందేల్‌ఖండ్‌లో తిరుగుబాటుకు నేతృత్వం వహించిందెవరు?

ఎ) హసన్ ఖాన్ బి) పిర్ అలీ
సి) ఖాన్ బహదూర్ ఖాన్ డి) కన్వర్ సింగ్

జవాబులు	1	2	3	4	5	6	7	8	9	10	11	12
	B	A	C	D	C	C	A	D	C	B	D	C

PDF compression, OCR, web optimization using a watermarked evaluation copy of CVISION PDFCompressor

భారత్‌లో సామాజిక, సాంస్కృతిక సంస్కరణోద్యమం

ఒక్క అక్షరం వేయి మెదళ్ల కదలిక అన్న మాటలో అతిశయోక్తి ఇసు మంత కూడా లేదు. ఆర్థికంగా, సామాజికంగా వలసపాలన దేశాన్ని భ్రష్టుపట్టించిందన్నది నిజమే. కానీ అదే సందర్భంలో బ్రిటిష్ హ యాంలో భారత్‌లోకి ప్రవేశించిన విద్య, రవాణాల వల్ల ఎంతో కొంత మేలు కూడా జరిగింది. మరీ ముఖ్యంగా బ్రిటిష్ రాకకు ముందు వరకు వైదిక, మదర్సా విద్యావిధానమే దేశానికి దిక్కు. కానీ వారు వెంట తీసుకువచ్చిన ఇంగ్లిష్ విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చింది. ఫలితంగా భారతీయుల ఆలోచనలకు నూతన ఒరవడి, పరిణితి, తిరుగుబాటుతత్వం జతగూడాయి. స్వాతంత్ర్య సమరానికి అదీ ఒక కారణంగా నిలిచింది. భారతీయ విద్యారంగంలో బ్రిటిష్‌వారు ప్రవేశపెట్టిన మార్పులు, దేశంలో సామాజిక-సాంస్కృతిక పునరుజ్జీవ నోద్యమాలను పరిశీలిద్దాం.

ఇంగ్లిష్‌తో పాటు బ్రిటిషర్లు భారత్‌లో సంస్కృత, అరబిక్, పారశీక విద్యల ప్రోత్సాహానికీ కృషి చేశారు. 1792లో జొనాథన్ డంకన్ సిఫార్సుల మేరకు బెంగాల్‌లో సంస్కృత కళాశాలను స్థాపించారు. వారన్ హేస్టింగ్స్ 1781లో పారశీక, అరబిక్ భాషల అధ్యయనం కోసం కలకత్తాలో మదర్సాను ఏర్పాటు చేశారు. 1813లో బ్రిటి ష్ పార్లమెంట్ ఈస్టిండియా సంఘం దేశంలో విద్యావ్యాప్తి కోసం లక్ష రూపాయలను కేటాయించింది. దేశంలో ఇంగ్లిష్‌ను రాజభాషగా చేయాలని విలియం బెంటింగ్, మెకాలే తీవ్రంగా ప్రయత్నించారు. 1818లో శెరాంపూర్ క్రైస్తవ సంఘాలు బాప్టిస్ట్ మిషనరీ కళాశాలను స్థాపించాయి. 1827లో ఎల్ఫిన్‌స్టన్ కళాశాలను, 1837లో అండర్‌సన్ మద్రాసులో క్రిస్టియన్ కాలేజీని, 1841లో రాబర్ట్ నోబెల్ మచిలీప ట్నంలో నోబెల్ కళాశాలను, 1844లో స్టిఫెన్ హిప్లాస్ నాగపూర్‌లో కళాశాలను, 1853లో ఆగ్రాలో సెయింట్ జాన్స్ కాలేజీని స్థాపించారు. 1854లో ఈస్టిండియా కంపెనీ బోర్డ్ ఆఫ్ కంట్రోల్ అధ్యక్షుడిగా చార్లెస్ వుడ్ ప్రతిపాదించిన నివేదిక ఆంగ్ల విద్యావ్యాప్తికి విశేషంగా ఉపయో గపడింది. దాన్ని ఇంగ్లిష్ అభివృద్ధికి 'మాగ్నా కార్టా'గా పరిగణిం చారు. ఉన్నత విద్యాభివృద్ధి లక్ష్యంగా 1857లో కలకత్తా, బొంబాయి, మద్రాస్‌లలో యూనివర్సిటీలను ఏర్పాటు చేశారు. వుడ్స్ ప్రతిపాదన లను, విద్యా బోధన అభివృద్ధికి సర్కారు చేపట్టాల్సిన చర్యలను అధ్యయనం చేయడం కోసం 1880లో విలియం హంటర్ నేతృ త్వంలో ఓ విద్యాసంఘాన్ని నాటి గవర్నర్ జనరల్ లార్డ్ రిప్పన్ ఏర్పాటు చేశారు. విద్యారంగంలో ప్రభుత్వ ప్రత్యక్ష నియంత్రణకు స్వస్తిపలికి, ప్రైవేటు భాగస్వామ్యాన్ని పెంపొందించాలని హంటర్ కమిటీ సూచించింది. 1902లో గవర్నర్ జనరల్ లార్డ్ కర్జన్ యూనివర్సిటీలపై సమీక్ష కోసం థామస్ ర్యాలీ కమిటీని నియమిం చారు. కమిటీ సూచనల మేరకు 1904లో విశ్వవిద్యాలయాల చట్టాన్ని చట్టసభలో ఆమోదించారు. 1921లో ద్వంద్వ పాలనను ప్రవేశపెట్టడం ద్వారా విద్యను రాష్ట్రాల అంశంగా గుర్తించారు. 1929లో సర్ ఫిలిప్ హర్‌టోగ్ కమిటీ నిర్బంధ విద్యావిధానాన్ని సమీక్షించి దానికి మద్దతు పలికింది. విద్యాభివృద్ధికి మరిన్ని సూచనల కోసం 1944లో జాన్ సార్జంట్ కమిటీని నియమించారు. 1947 నాటికి మన దేశంలో 25 విశ్వవిద్యాలయాలు, 643 అనుబంధ కళాశాలలు క్రియాశీలంగా ఉన్నాయి.

సామాజిక, సాంస్కృతిక సంస్కరణోద్యమం

దేశంలో పాతుకుపోయిన మూఢాచారాలను, అంధ విశ్వాసాలను, దురాచారాలను తుదముట్టించే సదాశయంతో సంస్కరణోద్యమాలు జరిగాయి. రాజారామ్మోహన్‌రాయ్ స్థాపించిన బ్రహ్మసమాజం, 1866లో బ్రహ్మసమాజ్ నుంచి విడిపోయి కేశవ్ చంద్రసేన్ తదితరులు స్థాపించిన అఖిల భారత బ్రహ్మసమాజ్‌లు స్త్రీ ఉద్ధరణకు చేసిన కృషి అంతా ఇంతా కాదు. కేశవ్ చంద్రసేన్ బాల్య వివాహాలకు పూనుకో వడంతో 1878లో ఆనంద మోహన్‌బోస్, చిప్లూంకర్‌లు సద్ధర్మ బ్రహ్మ సమాజాన్ని ఏర్పాటు చేశారు. 1875లో స్వామి దయానంద సరస్వతి స్థాపించిన ఆర్యసమాజం సాంస్కృతిక పునరుజ్జీవనానికి విభిన్నమైన కృషిచేసింది. శుద్ధి ఉద్యమం, గో సంరక్షణ ఉద్యమాలు ఆర్యసమాజ్ కార్యక్రమాల్లో అత్యంత వివాదాస్పదమైన అంశాలు. స్వామి శ్రద్ధా నంద ఆధ్వర్యంలోని గురుకుల వర్గంగా పిలిచే విభాగం సంస్కృత విద్యను మాధ్యమంగా ఉండాలని ప్రచారం చేయగా, లాలాలజపతి రాయ్, హన్స్‌రాజ్‌ల నేతృత్వంలోని వర్గం ఇంగ్లిష్ భాష కోసం పట్టుపట్టింది. 1875లో రష్యన్‌కు చెందిన మేడమ్ బ్లావట్స్కీ, కల్నల్ ఆల్కాట్‌ల నేతృత్వంలో దివ్యజ్ఞాన సమాజం ప్రారంభమైంది. తొలుత అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కోలో ఉన్న ఈ సంస్థ ప్రధాన కార్యాలయం అనంతర కాలంలో చెన్నైలోని అడయార్‌కు మారింది. 1916లో భార తీయులకు స్వయం పాలనాధికారాన్ని సాధించే ందుకు అనిబిసెంట్ నేతృత్వంలో హోంరూల్ ఉద్యమం ప్రారంభమైంది. ఈ ఉద్యమ ప్రచారం కోసం ఆమె కామన్ వీల్, న్యూ ఇండియా అనే పత్రికలను స్థాపించారు. సాంస్కృతిక పునరుజ్జీవనోద్యమంలో రామకృష్ణ మఠం నిర్వహించిన పాత్ర అద్వితీయమైంది. 1887లో బేలూరులో వివేకా నంద మఠాన్ని స్థాపించారు. దీనికి అనుబంధంగా 1897లో రామకృష్ణ మిషన్‌ను కూడా ఏర్పాటు చేశారు. ఆత్మారాం పాండురంగ స్థాపించిన ప్రార్థన సమాజం, దాదాజి పాండురంగ స్థాపించిన పరమహంస మండలి, హరిదయాల్ శాస్త్రి స్థాపించిన రాధాస్వామీ సత్సంగ్, శివనారాయణ్ అగ్నిహోత్రి స్థాపించిన దేవసమాజ్ వంటివి దేశంలో సామాజిక, సాంస్కృతిక వికాసానికి తిరుగులేని సేవ చేశాయి. ఇస్లామ్‌లో సంస్కరణలను లక్షిస్తూ తొలిసారిగా 1865లో తొలిసారిగా మౌలానా హుస్సేన్ అహ్మద్ నేతృత్వంలో దియోబంద్ ఉద్యమం

PDF compression, OCR, web optimization using a watermarked evaluation copy of CVISION PDFCompressor

ప్రారంభమైంది. మీరజ్ గులామ్ అహ్మద్ ప్రారంభించిన అహ్మదీయ ఉద్యమం కూడా ముస్లి ముల్లో సామాజిక ప్రగతిని లక్షించింది. మౌలా నా సిబిల్ నిమామీ స్థాపించిన నుద్వాఉల్, ఉలామా, నాజిర్ హుస్సేన్ ప్రారంభించిన అహల్ ఎ ఖొరాన్, అబ్దులా చక్రలావీ మొదలుపెట్టిన అహల్ ఎ హాదీస్ వంటి ఉద్యమాలు ముస్లిం సమాజంలో సంస్కర ణల కోసం కృషి చేశాయి. నిమ్న జాతుల్లోనూ చైతన్యం కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు జరిగాయి. బ్రాహ్మణ వ్యతిరేక ధోరణిని ప్రచారం చేస్తూ ఏర్పాటయిన జస్టిస్ పార్టీ 1923లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మద్రాస్ ప్రెసిడెన్సీలో గెలుపొందింది. ఇ.వి. రామస్వామి నాయకర్ ఆత్మగౌరవ పోరాటం అత్యంత ప్రసిద్ధమైంది. కుడి-అరసు పత్రిక ద్వారా ద్రవిడ మున్నెట్ర భావాలను ఆయన ప్రచారం చేశారు. మున్నా త్త పద్మనాభ పిళ్లై నాయక్ వెల్ఫేర్ సొసైటీ, రామన్ పిళ్లై మళయాల మనోరమలు కేరళ ప్రాంతంలో ప్రభావశీలంగా ఉన్నాయి. అంటరాని కులాలుగా భావించిన ఇజ్జవాలకు ఆలయ ప్రవేశాన్ని కల్పించడం కోసం నారాయణ గురు తిరుగులేని పోరాటం చేశారు. కర్ణాటకలో సిఆర్‌రెడ్డి నేతృత్వంలో బ్రాహ్మణ వ్యతిరేక భావజాలంతో ప్రజా మంత్రిమండలి ఏర్పాటయింది. బాంబే ప్రెసిడెన్సీలో జ్యోతిభాపూలే నేతృత్వంలో ఏర్పాటయిన సత్యశోధక్ సమాజ్ దిగువ కులాల్లో చైత న్యానికి నాంది పలికింది. అంటరాని మహర్ కులంలో జన్మించిన అంబేద్కర్ 'మహర్ సత్యాగ్రహం' ద్వారా నిమ్న కులాల్లో ఉద్యమ చైతన్యం రగిల్చారు. 1924లో ఆయన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాస్ అసోసియేషన్ ఏర్పాటు చేశారు.

ప్రాక్టీస్ ప్రశ్నలు...

1. కింది వాటిలో స్వామి దయానంద సరస్వతి రాసిన గ్రంథమేది?

ఎ) సత్యార్థ ప్రకాశ్ బి) వేద ప్రకాశ్
సి) సత్యార్థ భూమిక డి) వేద భాష్య భూమిక

2. లోకహిత వాదిగా పేరొందిన మహారాష్ట్రకు చెందిన సంఘసంస్కర్త ఎవరు?

ఎ) ఎం.జి. రణడే బి) జి.జి. అగార్కర్
సి) కేశవ్ చంద్రసేన్ డి) గోపాల్ హరి దేశ్‌ముఖ్

3. ముస్లింల సామాజిక, ఆర్థిక అభ్యున్నతి కోసం అలీఘఢ్ ఉద్యమాన్ని ప్రారంభించింది ఎవరు?

ఎ) సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్
బి) మౌలానా హుస్సేన్ అహ్మద్
సి) జఫర్ అలీ ఖాన్ డి) అజ్మల్ ఖాన్

4. విలియం బెంటింగ్‌పై ఒత్తిడి తెచ్చి సతీస హగమన దురాచారాన్ని రద్దు చేయించింది?

ఎ) దాదా కొండదేవ్ బి) దాదోబా పాండురంగ్
సి) రాజారామ్మోహన్‌రాయ్
డి) దేబేంద్రనాథ్ ఠాగూర్

5. సిక్కుల్లో సంస్కరణలను కాంక్షిస్తూ ఆరంభమైన కుకా ఉద్యమ స్థాపకుడు?

ఎ) తులసీరామ్ బి) రాధాకృష్ణ దేవ్
సి) హెచ్.ఎన్. కుంజ్రు డి) భగత్ జవహర్‌మల్

6. యువబెంగాల్ ఉద్యమాన్ని ప్రారంభించింది ఎవరు?

ఎ) శ్రీరామ్ బాజ్‌పాల్ బి) హెన్రీ వివియన్ డిరోజియో
సి) ఎస్.ఎస్. బెంగాలీ డి) జి.కె. దేవదర్

7. జొరాస్ట్రియన్ మత ప్రచారం కోసం నౌరోజీ ఫుర్దోంజీ ప్రారంభించిన పత్రిక ఏది?

ఎ) న్యూ ఇండియా బి) రఫ్ట్ గుఫ్తార్
సి) ఫమ్ ఇ ఫమ్‌హిద్ డి) జగత్ మిత్ర

8. గుజరాత్‌లోని టంకారా ప్రాంతంలో 1824లో జన్మించిన దయానంద సరస్వతి అసలు పేరు?

ఎ) మూల శంకర బి) శ్రద్ధానంద
సి) ఛటోపాధ్యాయ డి) స్వామి నారాయణ్

9. వితంతు వివేకం అనే గ్రంథాన్ని రాసిందెవరు?

ఎ) రణడె బి) వీరేశలింగం పంతులు
సి) ఈశ్వరచంద్ర విద్యాసాగర్
డి) గోపాల్ హరిదేశ్‌ముఖ్

10. దేవేంద్రనాథ్ ఠాగూర్ నేతృత్వంలో కొనసాగిన 'తత్వబోధిపత్రిక' భాషలో వెలువడింది?

ఎ) ఇంగ్లిష్ బి) బెంగాలీ
సి) హిందీ డి) మరాఠీ

11. కేరళలో తొలి ఆధునిక నవలైన ఇందులేఖను 1889లో రచించిందెవరు?

ఎ) సి.వి. రామన్ పిళ్లై బి) పద్మనాభ పిళ్లై
సి) చందర్ మీనన్ డి) రామకృష్ణ పిళ్లై

జవాబులు	1	2	3	4	5	6	7	8	9	10	11
	B	A	A	C	D	B	C	A	C	B	C

PDF compression, OCR, web optimization using a watermarked evaluation copy of CVISION PDFCompressor

పునరుజ్జీవనోద్యమం, సంస్కరణోద్యమాలు...

భారత్‌లో సాంఘిక, మత సంస్కరణోద్యమాలు పందొమ్మిదో శతాబ్దిలో ప్రారంభమయ్యాయి. బెంగాల్‌లో ప్రారంభమైన ఈ ఉద్యమం క్రమంగా దేశవ్యాప్తమైంది. ప్రాచీన భారతీయ సాహిత్య అధ్యయనం, ఆంగ్లవిద్య, సాహిత్య ప్రభావం, జాతీయతా భావం, విదేశీయులు భారతీయ సంస్కృతిని అణచివేయడానికి పాటించిన విధానాలకు వ్యతిరేకత, పాశ్చాత్య ప్రలోభాల్లో భారతీయులు పడకుండా చేయడం వంటి పలు కారణాలు కూడా పునరుజ్జీవనోద్యమానికి దోహదం చేశాయి.

పునరుజ్జీవనోద్యమానికి పాటుపడిన ఆయా సంస్థలు, వ్యక్తుల గురించి క్లుప్తంగా..

రాజారామ్ మోహన్ రాయ్ (1774-1833)

ఆధునిక యుగకర్తగా, బెంగాల్‌లో ప్రారంభమైన సాంస్కృతిక పునరుజ్జీవనోద్యమానికి ప్రథమ నాయకునిగా చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించాడు. ఈస్ట్ ఇండియా కంపెనీలో సామాన్య ఉద్యోగిగా పనిచేసే కాలంలో జాన్ డిగ్బీకి సన్నిహితుడై ఆంగ్లభాష నేర్చుకున్నాడు. ఇస్లాం మతస్థులకు మూలగ్రంథమైన ఖురాన్‌ను పఠించి తుహ్ఫత్ ఉల్ మువాహిద్దీన్ అనే గ్రంథాన్ని రచించి, 1803లో ముద్రించాడు. ఏకేశ్వరోపాసన ప్రతిమత సిద్ధాంతమని తెలిపాడు. వేదాంతాన్ని బెంగాలీ భాషలోకి అనువదించాడు. 1815లో ఆత్మీయసభను స్థాపించాడు. ప్రజలను చైతన్యపరచడానికి బెంగాలీ వారపత్రిక సంవాద కౌముది, పర్షన్ వారపత్రిక మిరాట్-ఉల్-అక్బర్ పత్రికలను నడిపాడు. వీటిలో ప్రధానంగా రాజకీయ, మత, నైతిక విషయాలను చర్చించేవారు. రాయ్ రచించిన పుస్తకాలు బెంగాలీ భాషలో 30 వరకు, ఆంగ్లభాషలో 40 వరకు ఉన్నాయి. 1820లో వెలువడిన 'ది ప్రిన్సిపుల్స్ ఆఫ్ జీసస్', 'ది గైడ్ టు పీస్ అండ్ హ్యాపీ నెస్' సంకలనాలు ముఖ్యమైనవి. ఇతడు హరిహరానంద వద్ద తంత్ర శాస్త్రాన్ని నేర్చుకున్నాడు.

రాయ్ నాయకత్వంలో 1828లో బ్రహ్మసమాజం ఆవిర్భవించింది. సమాజ సభ్యుల ఆరాధనలకు, ఉపాసనలకు 1830లో బ్రహ్మ మందిరాన్ని నిర్మించాడు. మానవులంతా ఒకే కుటుంబానికి చెందినవారని సమాజ సభ్యులు విశ్వసించారు. సతీసహగమన దురాచారాన్ని రూపుమాపడానికి, భారత్‌లో ఆంగ్ల విద్యావ్యాప్తికి కృషిచేసిన సంఘసంస్కర్త ఇతడు. ఈ విషయంలో గవర్నర్ జనరల్ విలియం బెంటిక్‌కు సహకారాన్నిచ్చాడు. మొఘల్ వంశ చక్రవర్తి II అక్బర్ క్రీ.శ. 1832లో రాజారామ్ మోహన్ రాయ్‌కు 'రాజా' అనే బిరుదునిచ్చాడు. రాయ్ 1833 సెప్టెంబర్ 27న ఇంగ్లండ్‌లోని బ్రిస్టల్ నగరంలో మరణించాడు.

దేవేంద్రనాథ్ ఠాగూర్ (1817-1905)

రాయ్ మరణానంతరం బ్రహ్మ సమాజానికి నాయకత్వం వహించిన ప్రముఖుడు. ఈయన 1842లో బ్రహ్మసమాజ సభ్యత్వాన్ని స్వీకరించాడు. ఉపనిషత్తుల ప్రేరణతో తాను 1839లో స్థాపించిన 'తత్వ బోధిని సభ'ను బ్రహ్మసమాజంలో విలీనం చేశాడు. వేదాలను, ఉపనిషత్తులను బోధించేందుకు 1840లో 'తత్వబోధిని పాఠశాల'ను స్థాపించాడు. 1843లో తత్వబోధిని పత్రికను అక్షయ్‌దత్తా సంపాదకత్వంలో ప్రారంభించాడు. 1843లో బ్రహ్మసమాజ సభ్యులకు నియమ నిబంధనలను పేర్కొంటూ... ఉపనిషత్తుల ఆధారంగా 'బ్రహ్మధర్మం'ను ప్రచురించాడు. ఈయన నాయకత్వంలో బ్రహ్మసమాజం వృద్ధి చెందింది. 1865 నాటికి బ్రహ్మసమాజంలో దేవేంద్రనాథ్, కేశవ చంద్రసేన్‌ల మధ్య అభిప్రాయ బేధాలు తలెత్తాయి. కేశవ చంద్రసేన్ బ్రహ్మసమాజం నుంచి వైదొలిగి, 1866లో 'బ్రహ్మసమాజ్ ఆఫ్ ఇండియా'ను స్థాపించాడు. దేవేంద్రనాథ్ నాయకత్వంలోని సమాజం 'ఆది బ్రహ్మసమాజం'గా కొనసాగింది.

కేశవ చంద్రసేన్ (1838-1884)

ఈయన 1857లో బ్రహ్మసమాజంలో చేరాడు. స్త్రీ విద్య, వితంతు వివాహాలను, వర్ణాంతర భోజనాలను, కులాంతర వివాహాలను సమర్థించాడు. చంద్రసేన్ 1861లో 'హిందూదేశ దర్పణం' అనే పక్షపత్రికను ప్రారంభించాడు. ఇది 1871లో ప్రథమ ఆంగ్ల దినపత్రికగా మారింది. ధర్మతత్వ అనే బెంగాలీ పత్రికను కూడా సేన్ ప్రారంభించాడు. స్త్రీలకు ప్రత్యేకంగా ప్రార్థనా మందిరాన్ని స్థాపించారు. ఈయన స్థాపించిన బ్రహ్మసమాజ్ ఆఫ్ ఇండియా (భారతీయ బ్రహ్మసమాజం)ను నవ బ్రహ్మసమాజం, భరతవర్షీయ సమాజంగా కూడా వ్యవహరిస్తారు. సేన్ నాయకత్వంలో 1870లో స్థాపించిన 'భారత సంస్కరణ సంఘం' భారతీయుల సాంఘిక, నైతిక అభ్యున్నతికి కృషి చేసింది. సేన్ కృషి ఫలితంగా వివాహ వయోపరిమితులను నిర్ణయిస్తూ 1872లో 'నేటివ్ మ్యారేజ్ యాక్ట్' రూపొందింది. ఈ చట్టం ప్రకారం 14 సంవత్సరాలు నిండిన బాలికలు, 18 సంవత్సరాలు నిండిన బాలురు మాత్రమే వివాహానికి అర్హులు. కానీ 1878లో ఈ చట్టానికి విరుద్ధంగా సేన్ తన కుమార్తె వివాహాన్ని యుక్తవయసు లేని కూచ్ బీహార్ యువరాజుతో జరిపించి విమర్శలను ఎదుర్కొన్నాడు.

శశిపాద బెనర్జీ

కేశవ చంద్రసేన్ ప్రభావంతో 40 సంవత్సరాల పాటు ప్రజాసేవలో గడిపాడు. 1873లో 'సాధారణ ధర్మసభ' అనే మత సంఘాన్ని స్థాపిం

PDF compression, OCR, web optimization using a watermarked evaluation copy of CVISION PDFCompressor

చాడు. ఈయన స్థాపించిన 'శ్రమజీవి' పత్రిక మొదటి కార్మిక పత్రికగా పేరుగాంచింది. 1887లో కలకత్తాలో వితంతు శరణాలయాన్ని స్థాపించాడు.

ఈశ్వరచంద్ర విద్యాసాగర్ (1820–1891)

బ్రహ్మసమాజ వ్యాప్తికి కృషిచేసిన బెంగాలీ నాయకుడు, సంస్కర్త, నాస్తికుడు, హేతువాది. స్త్రీల అభ్యున్నతికి విద్యాసాగర్ గణనీయమైన కృషి చేశాడు. వితంతు వివాహాలు శాస్త్ర సమ్మతమని 1856లో సిద్ధాంత గ్రంథాన్ని ప్రచురించాడు. ఇతని కృషి ఫలితంగానే బ్రిటిషర్ల తో 1856లో 'హిందూ వితంతు పునర్వివాహ చట్టం' రూపొందింది. విద్యాసాగర్ తన గృహంలో అనేక స్త్రీ పునర్వివాహాలను జరిపించాడు. 'వితంతు వివేకం' అన్న గ్రంథాన్ని రాశాడు.

ప్రాక్టీస్ ప్రశ్నలు

1.ఆధునిక యుగకర్తగా ఇతడు ప్రతీతి?
ఎ) వీరేశలింగం బి) ఈశ్వర చంద్ర విద్యాసాగర్
సి) రాజారామ్మోహన్‌రాయ్ డి) స్వామిదయానంద

2.రాజారామ్మోహన్‌రాయ్‌కు 'రాజా' అన్న బిరుదును ప్రసాదించిన మొఘల్?
ఎ) అక్బర్ బి) రెండో అక్బర్
సి) జహంగీర్ డి) బహదూర్‌షా–2

3.కింది వాటిలో 'హిందూదేశీ దర్పణం' అనే పక్ష పత్రికను స్థాపించింది?
ఎ) దేవేంద్రనాధ ఠాగూర్ బి) కేశవచంద్రసేన్
సి) శశిపాద బెనర్జీ డి) ఈశ్వరచంద్రవిద్యాసాగర్

4.'బ్రహ్మసమాజ్ ఆఫ్ ఇండియా' స్థాపకుడు?
ఎ) రాజారామ్మోహన్‌రాయ్ బి) దేవేంద్రనాథ్ ఠాగూర్
సి) కేశవచంద్రసేన్ డి) వీరేశలింగం

5.'సత్యశోధక్ సమాజ్' అనే సంస్థను స్థాపించింది?
(గత పరీక్షల్లో అడిగిన ప్రశ్న)
ఎ) దయానంద సరస్వతి బి) శ్రీ నారాయణగురు
సి) జ్యోతిరావు పూలె డి) పండిత రమాబాయి

6.ఆంగ్లంలో గోల్డ్‌స్మిత్ రాసిన వికార్ ఆఫ్ ది వేక్‌ఫీల్డ్ ఆధారంగా రూపుదిద్దుకుంది ఏది?
ఎ) సత్యవతి చరిత్ర బి) చంద్రమతి చరిత్ర
సి) రాజశేఖర చరిత్ర డి) సత్యరాజా పూర్వదేశయాత్ర

7.దేవేంద్రనాథ్ ఠాగూర్ 'తత్వబోధిని' సభను స్థాపించిన సంవత్సరం?
ఎ) క్రీ.శ. 1839 బి) క్రీ.శ. 1840
సి) క్రీ.శ. 1842 డి) క్రీ.శ. 1843

8.వివేకానందుని చికాగో సర్వమత సమ్మేళన ప్రసంగాన్ని కొనియాడిన పత్రిక?
ఎ) ప్రబుద్ధ భారత బి) న్యూయార్క్ టైమ్స్
సి) న్యూయార్క్ హెరాల్డ్ డి) ఇందు ప్రకాష్

9.దివ్యజ్ఞాన సమాజాన్ని 1875లో ఇక్కడ స్థాపించరు?
ఎ) అడయారు బి) ముంబయి
సి) న్యూయార్క్ డి) మాస్కో

జవాబులు	1	2	3	4	5	6	7	8
	C	B	B	C	C	A	A	C

PDF compression, OCR, web optimization using a watermarked evaluation copy of CVISION PDFCompressor

భారత్‌లో సాంఘిక, మత సంస్కరణోద్యమాలు పందొమ్మిదో శతాబ్దంలో ప్రారంభమయ్యాయి. బెంగాల్‌లో ప్రారంభమైన ఈ ఉద్యమం క్రమంగా దేశవ్యాప్తమైంది. దేశంలో సంస్కరణోద్యమాలకు పాటుపడిన వారిలో కొందరి గురించి..

పండిత రమాబాయి (1858-1922)

బొంబాయిలోని సంఘసంస్కర్తల్లో ఒకరు. ఈమెకు పండిత, సరస్వతి అనే బిరుదులున్నాయి. మహిళాభ్యుదయానికి పుణే పట్టణంలో 'ఆర్య మహిళా సమాజం'ను ప్రారంభించారు. హిందూ సమాజంలోని కులతత్వాన్ని విమర్శిస్తూ 'High Caste Hindu Woman' అనే గ్రంథాన్ని రచించారు. వితంతువుల కోసం 1889లో 'శారదా సదన్' అనే వసతిగృహాన్ని బొంబాయిలో స్థాపించారు.

రామకృష్ణ పరమహంస (1836-1886)

ప్రాచీన హైందవ మత ఔన్నత్యాన్ని ఆధునిక కాలంలో పునరుజ్జీవింపజేయడానికి కృషిచేసిన వ్యక్తి. ఈయన అసలు పేరు గదాధర చటోపాధ్యాయ. 1856లో బెంగాల్‌లోని దక్షిణేశ్వరంలో రాణి రాసమణి దేవి నిర్మించిన కాళికాలయంలో అర్చకత్వం స్వీకరించారు. 'దక్షిణేశ్వర యోగి'గా ప్రసిద్ధుడిగా పేరొందిన రామకృష్ణ పరమహంస శిష్యుడే వివేకానందుడు.

వివేకానంద-రామకృష్ణ మిషన్ (1863-1902)

వివేకానందుడి అసలు పేరు నరేంద్రనాథ్ దత్తా. ఈయన 1897లో 'రామకృష్ణ మిషన్'ను స్థాపించాడు. 1893లో చికాగోలో జరిగిన సర్వమత సమ్మేళనంలో ప్రసంగించడం ద్వారా ప్రపంచ దృష్టిని ఆకర్షించాడు. ఈ ఉపన్యాసం 'న్యూయార్క్ హెరాల్డ్' పత్రిక ప్రశంసలందుకొంది. స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు మానవులందరికీ కల్పించాలన్నది వివేకానందుని ఆశయం. ప్రతి వ్యక్తిలోనూ మహోన్నత స్థానం పొందే శక్తి సామర్థ్యాలు నిబిడీకృతమై ఉన్నాయని వివేకానందుడు ఉద్బోధించాడు. ఈయన ప్రబుద్ధ భారత అనే పత్రిక ద్వారా ఆధ్యాత్మిక ప్రచారం చేశాడు. 'భారతదేశ ఆధ్యాత్మిక సూర్యుడు'గా ప్రసిద్ధికెక్కారు.

సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ (1817-1898)

ముస్లింలలో పాశ్చాత్య సంస్కృతి పట్ల అవగాహన కలిగించడానికి, విద్యావ్యాప్తికి, ముస్లిం సమాజాన్ని సంస్కరించడానికి విశేషంగా కృషి చేశాడు. బ్రిటిషర్లు ముస్లిముల పట్ల ఉన్న వ్యతిరేకతను దూరం చేయడానికి 1860-61లో విధేయులైన భారతీయ ముస్లిములు అనే వ్యాసాన్ని ప్రచురించాడు. 1875లో అలీఘడ్ కేంద్రంగా ఇతడు స్థాపించిన మహమ్మదీయ ఆంగ్ల ప్రాచ్య కళాశాలే నేటి అలీఘడ్ యూనివర్సిటీ. ముస్లిం సంస్కరణకు ఈయన ప్రారంభించిన ఉద్యమం 'అలీఘడ్ ఉద్యమం'గా ప్రతీతి. ఈయన స్థాపించిన పత్రిక **Tahdibul Akhalq.** 'ఖురాన్ వైపు మరలండి' అనే నినాదం ఇతనిదే.

జ్యోతిరావ్ పూలె 1827-1890

మహారాష్ట్రకు చెందిన సంఘసంస్కర్త. థామస్ పెయిన్ రాసిన 'రైట్స్ ఆఫ్ మాన్' ఆయనను ఎంతగానో ప్రభావితం చేసింది. స్త్రీలకు విద్య నిషేధమని ప్రవచించిన మనుస్మృతిని తిరస్కరించాడు. మానసిక బానిసత్వం నుంచి శూద్రులను కాపాడాలనే ఉద్దేశంతో **'Tritiya Ratna'** అనే నాటకాన్ని ముద్రించి, పంచిపెట్టాడు. **'Priestcraft Expo sed'** అనే గ్రంథంలో సమాజంలో పాతుకుపోయిన ఆచారాలను, మూఢనమ్మకాలను ఖండించాడు. 1872లో 'గులాంగిరి' అనే గ్రంథాన్ని ప్రచురించాడు. ఈయన స్థాపించిన సంస్థయే 'సత్యశోధక్ సమాజ్'.

స్వామి దయానంద సరస్వతి - ఆర్యసమాజం (1824-1883)

దయానంద సరస్వతి అసలుపేరు మూలశంకర్. శృంగేరి మఠానికి చెందిన పరమానంద సరస్వతి వద్ద దీక్షను స్వీకరించాడు. తరువాత దయానంద సరస్వతిగా పేరు మార్చుకున్నాడు. మధురలో స్వామి విరజానంద వద్ద వేదసత్యాలను తెలుసుకున్నాడు. 1875లో బొంబాయి కేంద్రంగా 'ఆర్య సమాజం' అనే సంస్థను స్థాపించాడు. ఇతని రచనల్లో అతి ముఖ్యగ్రంథం 'సత్యార్థ ప్రకాశిక'. ఇది ఆర్యసమాజ సభ్యులకు ప్రామాణిక గ్రంథం. 1882 'గోరక్షణ సభ'ను స్థాపించి గోవధకు వ్యతిరేకంగా ప్రచారం చేశాడు. దయానందుని మరణానంతరం.. 1892లో ఆర్యసమాజ సభ్యుల్లో విద్య, ఆహారపు అలవాట్ల విషయంలో విబేధాలు తలెత్తడంతో ఆర్యసమాజం చీలిపోయింది.

అనీబిసెంట్-దివ్యజ్ఞాన సమాజం

సంస్కరణోద్యమంలో ప్రముఖపాత్ర వహించిన సంస్థలలో దివ్యజ్ఞాన సమాజం(థియోసాఫికల్ సొసైటీ) ఒకటి. దీనిని మొదట న్యూయార్క్ కేంద్రంగా రష్యాకు చెందిన బ్లావట్స్కీ, కల్నల్ హెన్రీస్టీల్ ఆల్‌కాట్‌లు స్థాపించారు. వీరు 1879లో భారతదేశం వచ్చి, మద్రాసు సమీపంలో

PDF compression, OCR, web optimization using a watermarked evaluation copy of CVISION PDFCompressor

అడయారు వద్ద దివ్యజ్ఞాన సమాజ కేంద్రాన్ని స్థాపించారు. ఈ సంస్థ కార్యకలాపాలు ఐర్లాండ్ మహిళ అనిబిసెంట్ 1893లో భారతదేశానికి రావడంతో ఊపందుకున్నాయి. హిందూ సమాజ ఉద్ధరణ లక్ష్యంగా ఈ సంస్థ కార్యకలాపాలు కొనసాగాయి. విద్య, రాజకీయాలపై అనిబిసెంట్ ఇచ్చిన ఉపన్యాసాలు 'భారతదేశమా మేలుకో (Wack up India)' అనే గ్రంథ రూపంలో ప్రచురితమయ్యాయి. ప్రజలలో జాతీయవాద స్ఫూర్తిని పెంపొందించడానికి అనీబిసెంట్ 'కామన్ లీల్', 'న్యూ ఇండియా' అనే పత్రికలను సాధనాలుగా ఉపయోగించుకుంది. 1921లో బెనారస్ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ సాధించింది. 1916లో తన నాయకత్వంలో హోమ్‌రూల్ (స్వపరిపాలన) ఉద్యమాన్ని ప్రారంభించింది. కాశీలో హిందూ కళాశాల స్థాపనకు కారకురాలు. ఈ కళాశాలే మదన్‌మోహన్ మాలవ్య ఆధ్వర్యంలో బెనారస్ విశ్వవిద్యాలయంగా ప్రసిద్ధికెక్కింది.

కందుకూరి వీరేశలింగం (1848-1919)

ఆధునిక ఆంధ్రదేశ సాంస్కృతిక పునరుజ్జీవ నోద్యమంలో ఆద్యుడు. ఈయన్ని 'ఆధునిక ఆంధ్ర పితామహుడు', 'దక్షిణ దేశ విద్యాసాగర్' అని పిలుస్తారు. 'గద్యతిక్కన'గా కూడా ప్రసిద్ధిగాంచారు. 1874లో 'వివేకవర్ధిని' అనే తెలుగు పక్షపత్రికను, తర్వాతి కాలంలో హాస్య సంజీవిని, సతీహిత బోధిని, సత్య సంవర్ధిని, తెలుగు జనానా, సత్య వాదిని పత్రికలను ప్రచురించాడు. ఆంధ్రదేశంలో స్త్రీ విద్యావ్యాప్తికి, వితంతు వివాహాలను జరిపించడానికి ప్రాముఖ్యతనిచ్చాడు. సత్యవతి చరిత్ర, చంద్రమతి చరిత్ర, సత్యసంవలిని వంటి గ్రంథాలు ఈయన రచనలే. తెలుగులో మొదటి నవలగా పేరుగాంచిన 'రాజశేఖర చరిత్ర' ఇతని రచనే. ఆంగ్లంలో గోల్డ్ రాసిన 'వికార్ ఆఫ్ ది వేక్‌ఫీల్డ్' ఆధారంగా రాజశేఖర చరిత్ర నవల రూపుదిద్దుకుంది. ఇందులో వితంతువుల దుస్థితిని వర్ణించాడు. 1879లో వితంతు వివాహం శాస్త్ర సమ్మతమే అంటూ రాజమండ్రిలో మొదటి బహిరంగ ఉపన్యాసం చేశాడు. 1881 డిసెంబరులో మొదటి వితంతు వివాహాన్ని జరిపించాడు. బ్రహ్మ వివాహం, సత్యరాజా పూర్వదేశ యాత్ర వంటి హాస్యనాటికలు రాశాడు. జీసస్ చరిత్ర, విక్టోరియా మహారాణి చరిత్రలను రాశాడు. బ్రహ్మసమాజ సభ్యుడు. తాను ప్రారంభించిన సంస్కరణోద్యమాన్ని కొనసాగించడానికి 1908లో 'హితకారిణి సమాజం'ను స్థాపించాడు.

రఘుపతి వెంకటరత్నం నాయుడు (1861-1939)

మచిలీపట్నంలో జన్మించాడు. సాంఘిక స్వచ్ఛత ఉద్యమ నిర్మాత. జీవితంలో స్వచ్ఛత, దేవదాసి వ్యవస్థను రద్దుచేయడం ఈ ఉద్యమ లక్ష్యాలు. బ్రహ్మ ప్రకాశిక, ది పీపుల్స్ ఫ్రెండ్, ది ఫెలో వర్కర్ పత్రికల ద్వారా తన ఉద్యమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళిన వ్యక్తి. 'బ్రహ్మర్షి'గా ప్రతీతి.

ప్రాక్టీస్ బిట్స్...

1. న్యూ ఇండియా, కామన్ వీల్ పత్రికలెవరివి?

ఎ) తిలక్ బి) అనీబిసెంట్
సి) శశిపాద బెనర్జీ డి) రాజారామ్మోహన్‌రాయ్

2.ప్రార్థనా సమాజ వ్యవస్థాపకులలో ప్రముఖుడు?

ఎ) మహదేవ గోవింద రెనడే బి) నౌరోజి ఫరోదొంజి
సి) డి.కె. కార్వే డి) స్వామిదయానంద

3.అలీఘర్ ఉద్యమ నిర్మాత?

(ఏపీపీఎస్సీ గత ప్రశ్నపత్రాలలో అడిగిన ప్రశ్న)

ఎ) మదన్‌మోహన్ మాలవ్య
బి) సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్
సి) సర్ సయ్యద్ ఇబ్రహీం డి) థియోడర్ బెక్

4.''గులాంగిరి'' గ్రంథ రచయిత?

ఎ) శశిపాద బెనర్జీ బి) జ్యోతిరావ్ పూలె
సి) శ్రీ నారాయణ గురు డి) రామస్వామి నాయకర్

5.ఆత్మగౌరవ ఉద్యమ నాయకులు?

ఎ) శ్రీ నారాయణ గురు బి) శ్రీ రామస్వామి నాయకర్
సి) డి.కె. కార్వే డి) జ్యోతిరావ్ పూలె

6. ఆర్యసమాజం నా తల్లి, వైదిక ధర్మం నా తండ్రి' అన్న వ్యక్తి?

ఎ) స్వామిదయానంద బి)లాలాలజపతిరాయ్
సి) వివేకానంద డి) తిలక్

7. రెహ్నుమాయ మజ్ దయాన్‌నన్ సభను స్థాపించింది ఎవరు?

ఎ) సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్ బి) నౌరోజిఫరోదొంజి
సి) డి.కె. కార్వే డి) శ్రీ నారాయణ గురు

8.కింది వానిలో దక్షిణ దేశ విద్యాసాగరునిగా పేరుగాంచింది?

ఎ) రఘుపతి వెంకటరత్నం నాయుడు
బి) వీరేశలింగం సి) ఈశ్వరచంద్రవిద్యాసాగర్
డి) దేశిరాజు పెదబాపయ్య

9. సత్యార్థ ప్రకాశిక ఈ సంఘ సభ్యులకు ప్రామాణిక గ్రంథం?

ఎ) బ్రహ్మసమాజం బి) ప్రార్థనాసమాజం
సి) ఆర్యసమాజం డి) థియోసాఫికల్ సొసైటీ

10. దక్షిణేశ్వర యోగి ఎవరంటే?

ఎ) వివేకానంద బి) రామకృష్ణపరమహంస
సి) స్వామిదయానంద డి) వీరేశలింగం

జవాబులు	1	2	3	4	5	6	7	8	9	10
	B	A	B	B	B	B	B	B	C	B

PDF compression, OCR, web optimization using a watermarked evaluation copy of CVISION PDFCompressor

స్వాతంత్ర్యం వైపు తొలి అడుగులు

అనుభవం మీద తత్వం బోధపడుతుందంటారు. బ్రిటిష్ వారి దమన నీతిని, దోపిడీ రీతిని అవగతం చేసుకొని వలస పాలకులపై సమైక్య సమరానికి సిద్ధమయ్యేందుకు భారతీయులకు వందేళ్లకు పైగా పట్టింది. 1885 డిసెంబరు 22న బొంబాయిలో ఉమేష్ చంద్ర బెనర్జీ నేతృత్వంలో 72 మంది ప్రతినిధులు సమావేశమై భారత జాతీయ కాంగ్రెస్(ఐ. ఎన్.సి.)కు అంకురార్పణ చేశారు. బ్రిటిష్ వలసవాదంపై భారతీయుల్లో చైతన్యాన్ని రేకెత్తించేందుకు ఐ.ఎన్.సి. నిర్విరామంగా కృషి చేసింది. వీరి పోరాటం ప్రధానంగా విజ్ఞప్తులు, ప్రార్థన, నిరసన ప్రాతిపదికల మీద సాగింది. వలస పాలకులు భారత్‌ను దోచుకుంటున్న తీరును, దేశ సంపద ఇంగ్లాండుకు తరలిపోతున్న వైనాన్ని దాదాబాయి నౌరోజీ 'డ్రెయిన్ థియరీ'ని ఆధారంగా చేసుకొని రాసిన 'ది పావర్టీ అండ్ అన్ బ్రిటిష్ రూల్ ఇన్ ఇండియా' గ్రంథంలో ససాక్ష్యంగా నిరూపించారు. 1886లో నౌరోజీ నేతృత్వంలో కలకత్తాలో జరిగిన ఐ.ఎన్.సి. ద్వితీయ వార్షిక సమావేశంలో సురేంద్రనాథ్ బెనర్జీ నేతృత్వంలోని నేషనల్ కాన్ఫరెన్స్ కాంగ్రెస్‌లో విలీనమైంది. 1887లో కాంగ్రెస్ తృతీయ వార్షిక సమావేశానికి బద్రుద్దీన్‌త్యాబ్జీ అధ్యక్షత వహించారు. మితవాదుల పోరాటం కారణంగా సివిల్ సర్వీసు పరీక్షకు హాజరయ్యే భారతీయ అభ్యర్థుల వయోపరిమితిని 22 ఏళ్లకు పెంచారు. 1892 నాటి ఇండియన్ కౌన్సిల్స్ చట్టం చట్టసభల్లో సభ్యుల సంఖ్యను పెంచారు. బ్రిటిష్ వ్యతిరేక వ్యాసాలను ప్రచురించినందుకు 1897లో తిలక్‌తో పాటు మరికొంతమంది పత్రికా సంపాదకులను జైళ్లలో వేశారు. 1898లో బ్రిటిష్ సర్కారుకు వ్యతిరేక భావనలను వ్యాప్తి చేయడాన్ని నేరంగా పరిగణిస్తూ చట్టం చేశారు. 1904లో పత్రికా స్వేచ్ఛను నియంత్రిస్తూ అధికార రహస్యాల చట్టాన్ని తీసుకువచ్చారు. 1904 కలకత్తా విశ్వవిద్యాలయ చట్టం, 1904 కలకత్తా మున్సిపల్ కార్పొరేషన్ చట్టాన్ని రద్దు చేశారు. 1905లో ప్రారంభమైన స్వదేశీ ఉద్యమం జాతీయోద్యమ చరిత్రలో అత్యంత విస్తృతంగా జరిగిన తొలిపోరుగా ప్రఖ్యాతి పొందింది. ప్రజాశక్తి మీద అపార నమ్మకమున్న అతివాదుల యుగం ఈ ఉద్యమంతోనే ప్రారంభమైంది. బెంగాల్‌ను విభజిస్తూ కర్జన్ చేసిన తీర్మానం ఈ ఉద్యమానికి ముఖ్య కారణం. బెంగాల్ విభజన అమల్లోకి వచ్చిన 1905 అక్టోబరు 16ను సంతాపదినంగా పాటించారు. వందేమాతర గీతాన్ని పాడుతూ.. గంగా స్నానాలాచరించారు. ప్రధానంగా లాల్, బాల్, పాల్‌ల నేతృత్వంలో స్వదేశీ ఉద్యమం దేశ వ్యాప్తంగా విస్తరించింది. ఉద్యమం అఖిల భారత స్థాయికి చేరుకోవడంతో 1912 మార్చి 22న బెంగాల్ విభజనను రద్దు చేస్తూ.. ఢిల్లీని రాజధానిగా ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

తిలక్ నేతృత్వంలో ఈ దశలో ఉద్యమం ఉద్ధృతంగా సాగింది. గణపతి ఉత్సవాలు (1893), శివాజీ ఉత్సవాలు (1895), మహారాష్ట్రలోని దుర్భిక్ష పీడిత ప్రాంతాల రైతులు బ్రిటిష్ వారికి పన్నులు చెల్లించాల్సిన అవసరం లేదంటూ 1896-97లలో తిలక్ చేసిన ఉద్యమాలు జాతీయ భావాలను గొప్పగా ప్రేరేపించాయి. దక్కన్ ఎడ్యుకేషన్ సొసైటీని స్థాపించడంతో పాటు తిలక్ న్యూ ఇంగ్లీష్ స్కూల్ ఏర్పాటుకు కూడా సహకరించారు. ఆ స్కూలే తర్వాత ఫెర్గుసన్ కాలేజీగా పరిణామం చెందింది. మరాఠా అనే ఇంగ్లీషు వార్తాపత్రికకు, కేసరీ అనే మరాఠీ పత్రికకు తిలక్ సంపాదకుడిగా వ్యవహరించారు. 1916లో ఆయన హోంరూల్ లీగ్‌ను స్థాపించి 'స్వరాజ్యం నా జన్మ హక్కు' అని గర్జించారు. 1908లో తిలక్‌ను అరెస్టు చేసి ఆరేళ్లపాటు బర్మాలోని మాండలె జైలుకు తరలించారు. పంజాబ్ కేసరిగా ప్రసిద్ధమైన లాలా లజపతిరాయ్ 'ఆర్యసమాజ్'లో 'కాలేజీ' పేరిట ఏర్పాటైన వేర్పాటు విభాగానికి నాయకుడు. పంజాబీ అనే వార్తాపత్రికకు ఆయన సంపాదక బాధ్యతలు నిర్వహించడంతోపాటు 'అన్‌హ్యా పీ ఇండియా' అనే గ్రంథాన్నీ రాశారు. 1907లో లాలాలజపతిరాయ్‌ని అరెస్టు చేసి బర్మాకు తరలించారు. విడుదలైన తర్వాత అమెరికాకు వెళ్లిన ఆయన, ఇండియన్ హోంరూల్ లీగ్‌ను 1914లో స్థాపించారు. అరబిందో ఘోష్ మరో కీలక నాయకుడు.'న్యూ ల్యాంప్స్ ఫర్ ది ఓల్డ్' పేరిట వరుసగా బ్రిటీష్ వ్యతిరేక వ్యాసాలను ఈయన వెలువరించారు. 'బందేమాతరం' అనే పత్రికకు ఆయన సంపాదకుడిగా ఉన్నారు. బెంగాల్ విభజన వ్యతిరేక ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న ఈయన 1906లో కలకత్తాలో ప్రారంభమైన బెంగాల్ నేషనల్ కాలేజీ ప్రిన్సిపల్‌గా నియమితుడయ్యారు. కెన్నెడీ హత్యతో సంబంధముందన్న ఆరోపణలపై అరబిందోను 1908లో అరెస్టు చేశారు. ఆ తర్వాత 1910లో ఆయన ఖైదు నుంచి తప్పించుకొని పాండిచ్చేరికి పారిపోయారు. సావిత్రి, ద లైఫ్ డివైన్ వంటి పుస్తకాలను రచించిన ఈయన స్వాతంత్రోద్యమంపై చెరగని ముద్ర వేశారు. 1907లో సూరత్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో మితవాదులు, అతివాదుల మధ్య స్పష్టమైన విభజన పొడచూపింది. అతివాదులకు ప్రజల మద్దతు ఉన్నప్పటికీ, కాంగ్రెస్‌లో తగిన సంఖ్యాబలం లేదు. కాబట్టి మితవాదులు వారిని 1916లో జరిగిన లక్నో సమావేశం వరకూ వేరుగానే పెట్టారు. 1916లో ఐ.ఎన్.సి., ముస్లిం లీగ్‌ల మధ్య చరిత్రాత్మక లక్నో ఒప్పందం కుదిరింది. అదే క్రమంగా మత ప్రాతిపదికన నియోజకవర్గాల ఏర్పాటు జరిగిన మాంటెగ్ చెమ్స్‌ఫర్డ్ సంస్కరణలకు కారణమైంది. 1916లో అనిబిసెంట్ నేతృత్వంలోనూ హోంరూల్ లీగ్ ప్రారంభమైంది. స్వయంపాలనను కోరుతూ ఏర్పాటైన ఈ లీగ్ తిలక్

PDF compression, OCR, web optimization using a watermarked evaluation copy of CVISION PDFCompressor

స్థాపించిన 'హోంరూల్ లీగ్'తో సమన్వయంతో పనిచేసింది. 1917లో బాధ్యతయుతా ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని మాంటెగ్ హామీ ఇవ్వడంతో అనిబిసెంట్ ఒక్కసారిగా బ్రిటిష్‌వారికి అనుకూలంగా మారిపోయారు. ఫలితంగా క్రమంగా హోంరూల్ ఉద్యమం మసకబారిపోయింది. స్వాతంత్రోద్యమంలో విప్లవవాద దశ కూడా ఉద్ధృతంగానే సాగింది.బరీంద్రకుమార్ ఘోష్, జతీంద్రనాథ్ బెనర్జీ, ప్రమోత మిట్టర్‌లు కలిసి 1902లో కలకత్తా అనుశీలన్ సమితిని ఏర్పాటు చేసి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా రహస్య ఉద్యమం సాగించారు. పుతిన్ దాస్ నేతృత్వంలో 1902లో ఢాకా అనుశీలన్ సమితి ఏర్పాటైంది. 1899లో సావర్కర్ సోదరుల ఆధ్వర్యంలో మిత్రమేళ సంస్థ ప్రారంభమైంది. 1907లో గణేష్ సావర్కర్ అభినవ భారత్ అనే సంస్థను ప్రారంభించారు. 1924లో సచిన్ సన్యాల్, జోగేశ్ చంద్ర ఛటర్జీల నేతృత్వంలో హిందూస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్ ఏర్పాటైంది. 1913లో అమెరికాలో హర్‌దయాల్, సోహైన్ సింగ్‌ల ఆధ్వర్యంలో గదర్ పార్టీ ప్రారంభమైంది. ఇండియన్ ఇండిపెండెన్స్ లీగ్ 1942లో రాస్‌బిహారీ బోస్ అధ్యక్షతన ప్రారంభమైంది. 1897లో బ్రిటిష్ అధికారులైన రాండ్, అయెరిస్ట్ సోదరులను దామోదర్, బాలకృష్ణ సోదరులు హతమార్చారు. 1908లో కుదిరామ్ బోస్, ప్రఫుల్ల చాకి కలిసి కెన్నెడీ హత్యలో పాలుపంచుకున్నారు. 1912లో లార్డ్ హార్డింగ్‌పై.. రాస్‌బిహారీ బోస్, సచిన్ సన్యాల్‌లు హత్యాయత్నం చేశారు. కర్జన్ విల్లీ అనే బ్రిటిష్ అధికారిని 1909లో మదన్‌లాల్ ధింగ్రా అనే స్వాతంత్ర్యయోధుడు లండన్‌లో హతమార్చాడు. 1928 డిసెంబరులో శాండర్స్‌ను భగత్‌సింగ్, ఆజాద్, రాజ్‌గురులు లాహోర్‌లో హతమార్చారు. లజపతిరాయ్ హత్యకు ప్రతీకారంగా శాండర్స్‌ను చంపారు. 1929లో భగత్‌సింగ్, భటుకేశ్వర్ దత్తాలు కలిసి కేంద్ర శాసనసభ భవనంపై బాంబులు విసిరారు.

ప్రాక్టీస్ ప్రశ్నలు...

1. అమృత బజార్ పత్రికను స్థాపించింది ఎవరు?

ఎ) సురేంద్రనాథ్ బెనర్జీ బి) హరిశ్చంద్ర ముఖర్జీ
సి) గిరీశ్చంద్ర ఘోష్ డి) శిశిర్ కుమార్ ఘోష్

2. భారత జాతీయ కాంగ్రెస్ ప్రారంభ సమయంలో భారత 'సెక్రటరీ ఆఫ్ స్టేట్'గా ఎవరున్నారు?

ఎ) లార్డ్ ఎల్గిన్ బి) లార్డ్ హామిల్టన్
సి) లార్డ్ క్రాస్ సి) లార్డ్ మోరిలె

3. భారత జాతీయ కాంగ్రెస్ తొలి మహిళా అధ్యక్షురాలెవరు?

ఎ) రాజ్ కుమారీ అమృత్‌కౌర్
బి) అనిబిసెంట్ సి) సరోజినీ నాయుడు
డి) సుచేత కృపలానీ

4. భారత జాతీయ కాంగ్రెస్ తొలి ముస్లిం అధ్యక్షుడెవరు?

ఎ) బద్రుద్దీన్ త్యాబ్జి బి) సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్
సి) మహమ్మద్ అలీ జిన్నా డి) అబ్దుల్ కలామ్ ఆజాద్

5. అత్యంత కీలకమైన ఐ.సి.ఎస్. పరీక్షలను ఇంగ్లాండులో, భారత్‌లో ఒకేసారి జరపడం ఎప్పటి నుంచి ప్రారంభమైంది?

ఎ) 1914 బి) 1926 సి) 1923 డి) 1938

6. వ్యవసాయాభివృద్ధిని లక్షించి లార్డ్ కర్జన్ వ్యవసాయ పరిశోధన సంస్థను ఎక్కడ ఏర్పాటు చేశారు?

ఎ) మద్రాసు బి) పూసా
సి) ఢాకా డి) లక్నో

7. బ్రిటిష్ పాలన కాలంలో గవర్నర్ పదవిని అధిష్టించిన మొట్టమొదటి భారతీయుడు ఎవరు?

ఎ) సురేంద్ర బెనర్జీ బి) మైఖెల్ బెనర్జీ
సి) ఎస్.పి.సిన్హా డి) మోతీలాల్ నెహ్రూ

8. న్యూ ఇండియా అనే వారపత్రికను ఎవరు ఏర్పాటు చేశారు?

ఎ) తిలక్ బి) బిపిన్ చంద్రపాల్
సి) అరబిందో ఘోష్ డి) అనిబిసెంట్

9. ఏ రాజప్రతినిధి హయాంలో 1881లో మొదటి ఫ్యాక్టరీ చట్టాన్ని ఆమోదించారు?

ఎ) రిప్పన్ బి) లిట్టన్
సి) డఫ్రిన్ డి) కర్జన్

10. ఇండియన్ సోషియాలజిస్ట్ పత్రికను ఎవరు ప్రారంభించారు?

ఎ) బ్రహ్మోబందబ్ ఉపాధ్యాయ్
బి) వీరేంద్రనాథ్ ఛటోపాధ్యాయ్
సి) శ్యామ్జీ కృష్ణ వర్మ డి) ధరణి గోస్వామి

జవాబులు	1	2	3	4	5	6	7	8	9	10
	D	C	B	A	C	B	C	B	A	C

PDF compression, OCR, web optimization using a watermarked evaluation copy of CVISION PDFCompressor

గాంధీ ప్రవేశం స్వాతంత్ర్య సమరంలో గుణాత్మక మార్పులను తీసుకు వచ్చింది. వలస పాలకులకు వ్యతిరేకంగా కొత్త వర్గాలను తెర మీదకు తీసుకువచ్చింది. జాతిని ఏకం చేసింది. గాంధీ 1915లో దక్షిణాఫ్రికా నుంచి భారత్‌కు తిరిగివచ్చింది మొదలు జనంలో మమేకమయ్యారు. మానవహక్కులను హరించేవిధంగా రౌలత్ కమిటీ చేసిన సూచన లను వ్యతిరేకిస్తూ ఏప్రిల్ 6, 1919ను జాతీయ నిరసన దినంగా ప్రకటించారు. ఆ నేపథ్యంలో సత్యపాల్, లజపతిరాయ్, సైపుద్దీన్ కిచ్లూలు అదృశ్యమయ్యారు. అందుకు బ్రిటిషర్లే కారణమని పంజా బీలు భావించారు. దీంతో అల్లర్లు మొదలయ్యాయి. శాంతి భద్రతల పరిరక్షణ కోసం నియమితుడైన జనరల్ డయ్యర్ క్రూరంగా వ్యవహ రించారు. అతడి ప్రవర్తనపై నిరసన తెలియజేసే సమయంలో ఏప్రిల్ 13, 1919న జలియన్ వాలాబాగ్‌లో భీతావహ హత్యాకాండ జరిగింది. ఈ పరిణామాలన్నీ గాంధీజీ సంకల్పాన్ని దృఢతరం చేశా యి. ప్రపంచ ముస్లింలకు ప్రతినిధి అయిన ఖలీఫా వ్యవస్థను రద్దు చేస్తూ బ్రిటిష్ ప్రభుత్వం జారీచేసిన తీర్మానంపై భారత్‌లో నిరసన జ్వాల ఎగిసింది. అలీ సోదరుల నేతృత్వంలో ఖిలాఫత్ కమిటీ ఏర్పా టైంది. భారత్‌లో ఖిలాఫత్ ఉద్యమానికి గాంధీజీ తన సంపూర్ణ మద్దతు ప్రకటించి ముస్లింలకు అభిమానపాత్రుడయ్యారు. 1920లో కలకత్తా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో సహాయ నిరాకరణ ఉద్యమ నాయకుడిగా గాంధీజీని ఎన్నుకున్నారు. దేశవ్యాప్తంగా విదేశీ వస్తువుల సంపూర్ణ బహిష్కరణ, పన్నుల నిరాకరణ అమలైంది. కాంగ్రెస్ సామాజిక పరిధి గణనీయంగా విస్తరించింది. 1922 ఫిబ్ర వరిలో గోరఖ్ పూర్ సమీపంలోని చౌరీచౌరాలో హింస చెలరేగడంతో –గాంధీజీ హఠాత్తుగా ఉద్యమాన్ని నిలిపివేశారు. ఉద్యమానికి మద్దతు పలికిన అలీ సోదరులు – తమను మాట మాత్రం కూడా సంప్రదించ కుండా దాన్ని రద్దు చేయడంతో గాంధీపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మరోవైపు ఉద్యమ బహిష్కరణ అనంతరం పరిస్థితులు– కాంగ్రె

గాంధీజీకి వ్యతిరేకంగా మోతిలాల్ నెహ్రూ నేతృత్వంలో స్వరాజ్ పార్టీ ఏర్పాటుకు దారితీశాయి. ఏది ఏమైనా కార్మిక, కర్షక, మేధావి వర్గాలను సహాయ నిరాకరణ ఉద్యమం ఏకం చేసిందనే చెప్పాలి. స్వాతంత్ర్య సాధన క్రమంలో గాంధీ చేసిన మరో సమరం శాసనోల్లంఘన ఉద్యమం. 1930 మార్చి 12న 78 మంది అనుచరులతో సబర్మతీ ఆశ్రమం నుంచి దండికి కాలినడకన గాంధీజీ బయల్దేరడంతో ఉప్పు సత్యాగ్రహం మొదలైంది. ఏప్రిల్ 6 నాటికి సుమారు 250 మైళ్ల దూరం నడిచి మహాత్ముడు దండిని చేరుకున్నారు. పోలీసుల దమనకాండను సత్యాగ్రహంతో ఎదుర్కొని ఉప్పును తయా రు చేశారు. అది మొదలు శాసనోల్లంఘనోద్యమం దేశవ్యాప్తంగా విస్త రించింది. ఆంధ్రలో ఈ ఉద్యమ రథసారథిగా కొండా వెంకటప్ప య్యను నియమించారు. భారత వాయవ్య ప్రాంతానికీ ఉద్యమం విస్తరించింది. 'సరిహద్దు గాంధీ'గా ప్రసిద్ధుడైన ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ నేతృత్వంలో 'కుదాయ్ ఖిద్‌మత్‌గార్' (ఎర్ర చొక్కాలు) అనే సంస్థ ఏర్పాటైంది. ఇదే కాలంలో బెంగాల్‌కు చెందిన విప్లవనేత సూర్యసేన్ 1930 ఏప్రిల్ 18న అనుచరులతో కలిసి చిట్టగాంగ్‌లోని సైనిక స్థావరంపై దాడి జరిపి దాన్ని స్వాధీనం చేసుకున్నాడు. 'భారత రిపబ్లిక్ సైన్యాన్ని' స్థాపించి స్వాతంత్ర్య ప్రకటన చేశారు. రాణి గైడిన్లు నేతృత్వంలో నాగాలాండ్‌లో బ్రిటిష్ వ్యతిరేక పోరాటం జరిగింది. శాసనోల్లంఘన ఉద్యమం జరుగుతున్న నేపథ్యంలోనే సైమన్ కమిషన్ నివేదికపై చర్చలు జరిపేందుకు 1930లో లండన్‌లో మొదటి రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. జాతీయ కాంగ్రెస్ సమావేశా లను బహిష్కరించింది. 1931 సెప్టెంబర్‌లో రెండో రౌండ్ టేబుల్ సమావేశంలో గాంధీ పాల్గొన్నారు. దేశానికి డొమినియన్ ప్రతిపత్తి కోసం గట్టిగా పట్టుపట్టారు. దానికి బ్రిటిష్‌వారు తిరస్కరించడంతో శాసనోల్లం ఘనోద్యమం మళ్లీ ప్రారంభమైంది. భారతీయ నాయకుల్లో విభేదాలు, బ్రిటిష్ అణచివేత విధానాల ఫలితంగా ఉద్యమం క్రమం గా బలహీనపడింది. 1933, మేలో ఉద్యమాన్ని నిలిపివేస్తున్నట్లు జాతీయ కాంగ్రెస్ అధికారికంగా ప్రకటించింది. భారత స్వాతంత్ర్య ప్రస్థానంలో అత్యంత కీలక ఘట్టం 'క్విట్ ఇండియా' ఉద్యమం. భారతీయుల మనోభావాలను పట్టించుకోకుండా దేశాన్ని రెండో ప్రపంచ యుద్ధంలోకి దించడం, పాకిస్థాన్ ఏర్పాటుకు మద్దతుగా ఆగస్టు ప్రతిపాదనలను అంగీకరించడం, యుద్ధకాలంలో పెద్ద ఎత్తున జరిగిన మానవహక్కుల ఉల్లంఘనలు, మిత్రపక్ష సేనలు భారతీయు లను హీనంగా చూడటం వంటివి 'క్విట్ ఇండియా ఉద్యమానికి' కారణమయ్యాయి. ఆగస్టు 6, 1942న బొంబాయిలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ 'క్విట్ ఇండియా' తీర్మానం చేసింది. ఆ మరుసటి రోజే గాంధీ సహా ఇతర నాయకులందరిని బ్రిటిషర్లు ఖైదు చేయ డంతో ఉద్యమానికి సారథులు కొరవడ్డారు. అయినప్పటికీ ఉద్యమం దేశవ్యాప్తంగా దావానలంలా పాకింది. ప్రభుత్వ వ్యవస్థలను నిర్వీర్యం చేసే కార్యక్రమం పెద్ద ఎత్తున జరిగింది. రైతులు వివిధ ప్రాంతాల్లో సమాంతర ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకున్నారు. ఉద్యమ నేపథ్యం లోనే సుభాష్ చంద్రబోస్ నేతృత్వంలో ఆజాద్ హింద్ ఫౌజ్ ఏర్పాటు జరిగింది. జపాన్ ప్రధాని 'కైజో' ఆహ్వానం మేరకు బోస్ భారత జాతీయ సైన్యం నాయకత్వాన్ని చేపట్టారు.

జపాన్ సహాయంతో బోస్ సింగపూర్‌లో ప్రజా ప్రభుత్వాన్ని

PDF compression, OCR, web optimization using a watermarked evaluation copy of CVISION PDFCompressor

స్థాపించారు. భారత ప్రజల కోసం అక్కడ రేడియోను ఏర్పాటు చేశారు. మరోవైపు భారత్‌లో అరుణా అసఫ్ అలీ, జయప్రకాష్ నారాయణ్‌లు క్విట్ ఇండియా ఉద్యమానికి పరోక్ష సహకారమందించారు. బ్రిటిష్ వారి దమనకాండ ఫలితంగా ఉద్యమం క్రమంగా బలహీన పడింది. ఉద్యమం విఫలమైనప్పటికీ – బ్రిటిష్‌వారు ఇక ఎంతోకాలం దేశంలో మనలేరన్న స్పష్టమైన సంకేతాలను మాత్రం అది ఇవ్వగలిగింది. బ్రిటిష్ వారి వెన్ను విరిచిన ఉద్యమాలకు అడుగడుగునా గాంధీ ప్రేరణగా నిలిచారు. భారతీయుల్లో ఆయన ఆత్మవిశ్వాసాన్ని నింపారు. అందుకే ఆయన జాతిపితగా మిగిలారు.

ప్రాక్టీస్ ప్రశ్నలు...

1. భారత జాతీయవాదులు సైమన్ కమిషన్‌ను ఎందుకు వ్యతిరేకించారు?

ఎ) సైమన్ బ్రిటిష్‌వాడు
బి) కమిషన్‌లో భారతీయులెవరూ లేనందున
సి) జాతీయవాదులతో సైమన్‌కు వైరం ఉంది
డి) ఇవేవీ కాదు

2. వ్యక్తిగత సత్యాగ్రహం చేసి 1940లో అరెస్ట యిన తొలి వ్యక్తి ఎవరు?

ఎ) చౌదరి రహమతుల్లా బి) కొండా వెంకటప్పయ్య
సి) ఆచార్య వినోబాభావే డి) అరుణా అసఫ్ అలీ

3. కాంగ్రెస్‌కు అధ్యక్షత వహించిన మొదటి ఆంధ్రుడు?

ఎ) సరోజిని నాయుడు బి) మాధవ కేలాస్పన్
సి) రామస్వామి డి) ఆనందాచార్యులు

4. క్విట్ ఇండియా ఉద్యమ సందర్భంగా బ్రిటిష్ ప్రభుత్వం గాంధీజీని ఎక్కడ నిర్బంధించింది?

ఎ) పూనాలోని ఆగాఖాన్ భవనం
బి) ఎరవాడ జైలు సి) బొంబాయి
డి) కలకత్తా

5. ఏ ఉద్యమ సమయంలో బ్రిటిష్ వైఖరికి నిరసనగా గాంధీజీ 'కైజర్ ఎ హింద్' బిరుదును త్యజించారు?

ఎ) క్విట్ ఇండియా బి) శాసనోల్లంఘన
సి) సహాయ నిరాకరణ డి) ఖిలాఫత్

6. గాంధీజీ దక్షిణాఫ్రికాలో స్థాపించిన సంఘం ఏమిటి?

ఎ) ట్రాన్స్‌వెల్ ఫామ్ బి) ఫోనిక్స్ ఫామ్
సి) డర్బన్ ఫామ్ డి) సబర్మతి ఫామ్

7. ముస్లింలీగ్ ప్రారంభించిన పత్రిక పేరు?

ఎ) ఇంక్విలాబ్ బి) కామ్
సి) స్టార్ ఆఫ్ ఇండియా డి) బాంబే క్రానికల్

8. దక్షిణాఫ్రికాలో గాంధీజీ తన భావాల ప్రచారానికి ఏర్పాటు చేసిన పత్రిక ఏది?

ఎ) కామన్‌వీల్ బి) ఇండియన్ ఒపీనియన్
సి) హరిజన్ డి) దక్షిణాఫ్రికా టైమ్స్

9. 'భారత అశాంతి పిత'గా తిలక్‌ను అభివర్ణించిందెవరు?

ఎ) వాలెంటైన్ చిరోల్ బి) రెండో మింటో
సి) డిజ్రాలీ డి) చెమ్స్‌ఫర్డ్

10. ఆజాద్ హింద్ ఫౌజ్ మహిళా విభాగానికి ఎవరు అధ్యక్షత వహించారు?

ఎ) అరుణా అసఫ్ అలీ బి) రాణి గైడిన్లు
సి) సరోజినీ నాయుడు డి) కెప్టెన్ లక్ష్మి

11. 'నాకు రక్తమివ్వండి. నేను మీకు స్వాతంత్ర్యమిస్తాను' అన్నదెవరు?

ఎ) స్వామి వివేకానంద బి) సుభాష్ చంద్రబోస్
సి) భగత్‌సింగ్ డి) సూర్యసేన్

12. 1924లో బెల్గాం కాంగ్రెస్ సమావేశాలకు అధ్య క్షత వహించిందెవరు?

ఎ) మోతీలాల్ నెహ్రూ బి) భూపేంద్రనాథ్ బోస్
సి) లజపతిరాయ్ డి) మహాత్మాగాంధీ

జవాబులు	1	2	3	4	5	6	7	8	9	10	11	12
	B	C	D	A	C	B	C	B	A	D	B	D

PDF compression, OCR, web optimization using a watermarked evaluation copy of CVISION PDFCompressor